



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 09 నవంబర్ 2025

పేజీలు 12


## అనంతపురము జిల్లా ప్రజలకు

# మా కుటుంబం రుణపడి ఉంటుంది

కురబలను గుండెల్లో పెట్టుకుంటాం...
గుడి కట్ట పూజారులకు గౌరవ వేతనం ఇస్తాం

భైరవానితిప్ప ప్రాజెక్టును మేమే పూర్తి చేస్తాం

ఆర్డిటి లైసెన్సులను పునరుద్ధించాం

తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజకీయ స్వతంత్రం

ఎమ్మెల్యే సురేంద్ర బాబుపై హర్షం వ్యక్తం చేసిన నారా లోకేష్..

రాష్ట్ర పండుగ భక్త కనకదాసు జయంతి జరుపుకోవడం నా అదృష్టం

- మంత్రి నారా లోకేష్

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలకు మా కుటుంబం రుణపడి ఉంటుందని రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పట్టణంలోని కనకదాస్ విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్ర మంత్రిలు, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సబితమ్మ, ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాలువ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, సింధూర రెడ్డి, గుమ్మనూరు జయరాం, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, బండారు శ్రావణి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్ కనకదాస్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కనకదాసు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర కురబల కులస్తులను గుండెల్లో పెట్టుకుంటామని, గుడికట్టు పూజారులకు గౌరవ వేతనం త్వరలోనే అందిస్తామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల కు రాజకీయంగా ఎదగడానికి స్వతంత్ర అందించింద న్నారు. బిటిపి ప్రాజెక్ట్ పనులను తెలుగుదేశం పార్టీ ప్రారంభిం చిందని, మేమే బీటీపి ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని నారా లోకేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్త కనకదాస్ 538వ జయంతిని అధికారికంగా ప్రకటించింది అన్నారు. జిల్లాలోని ఆర్డిటి సంస్థ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని,

మిగతా 4లో



ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పర్యటనకు

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు కట్టు దిట్టంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పి సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్, శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ అంకిత సూరణ మహావీర్, వివిధ శాఖల అధికారులతో కలిసి పుట్టపర్తిలో ప్రధాన మంత్రి పర్యటించే ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సమీక్షించారు.ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పాల్గొననున్న నేపథ్యంలో శ్రీ సత్యసాయి విమానాశ్రయం, లాంజ్‌లు, హిల్ వ్యూ స్టేడియం, సాయి కుల్వంత్ హాలు తదితర ప్రాంతాలలో చేయాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

మిగతా 02

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవముక్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువుదీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని

మిగతా 3లో

## అక్కడంతా

కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని...

# ఆయనిష్టమే!

ధర్మవరం ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ నియంత. ఈయన తనకున్న పలుకుబడితో ధర్మవరం ఎన్జీవో హెూం ను ఇతరుల నుంచి స్వాధీనం చేసుకుని పేకాట కేంద్రంగా మార్చేసి వ్యవస్థకే మాయని మచ్చ తీసుకొచ్చిఅప్రతిష్ట పాలు చేసిన సంగతి తెలిసిందే. ఈయన ఎన్జీవో హెూంను పేకాట క్లబ్బుగా మార్చడం ఉమ్మడి జిల్లానే కాదు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది.




మిగతా 2లో

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఈ ట్రెజరీ నియంత వ్యవహరిస్తున్న తీరు పలువురు ఉద్యోగులు బయట వ్యక్తులు సైతం ఆందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఈయన ఎక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఆయనిష్ట ప్రకారమే నడుచుకుంటాడనే విమర్శలు ఆ శాఖ వర్గాల ద్వారా వ్యక్తమవుతోంది. ఎంత స్థాయి ఉద్యోగి అయినా ఈయన సలహాలే పాటించాలి. ఆ సలహాలను ఎవరైనా ధిక్కరిస్తేచాలు అవతల ఎంతటి ఉన్నత స్థాయి అధికారైన లేదా మరి ఎవరైనా సరే ఆయన వేధింపులకు గురికాక తప్పదు.

- నచ్చని వారిపై బెదిరింపులు, భౌతిక దాడులు
- హడలెత్తిపోతున్న సాటి ఉద్యోగులు
- ఉన్నతోద్యోగులు ఆయన చెప్పినట్లు వినాల్సిందే!
- గతంలో ఓ ప్రిన్సిపాల్ పై దురుసు ప్రవర్తన
- ధర్మవరం ట్రెజరీ నియంత వ్యవహారశైలిపై పలువురు ఆందోళన

## ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

» మొదటి పేజీ తరువాయి

ఎన్.టి.చౌదరి లేఅవుట్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ స్థలం పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. విమానాశ్రయం నుంచి ప్రశాంతి నిలయం వరకు ప్రధానమంత్రి పర్యటన మార్గం, శ్రీ సత్యసాయి మహా సమాధి దర్శనం, స్టేడియంలో జరిగే కార్యక్రమాలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. విఐపీలు, వాహనాల పార్కింగ్, ట్రస్ట్‌కు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు, ప్రజా నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేసి ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ సూచించారు.

## దళిత నాయకులు, దళిత సంఘాల నాయకులు అపార్థం చేసుకోవద్దు

### ఎక్కడా కూడా ఆగి ఏ ఒక్కరి విగ్రహానికి పూలమాలలు వేయలేదు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలకు విచ్చేసిన విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయలేదని అనవసరపు ఆందోళన చేయడం తగదని ప్రతి ఒక్క దళిత సోదరులు గుర్తుంచుకోవాలని, దళిత మాజీ ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు అన్నారు. నేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద దళిత నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ రాత్రి కొందరు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నారా లోకేష్ దిగి పూలహారం వేయలేదని అనవసరపు హంగామా చేశారని, నారా లోకేష్ షెడ్యూల్ ప్రకారం ఎక్కడా కూడా దిగి పూలహారం వేస్తారని లేదని కొందరు దళితులు ఇలా చేయడం సరికాదని అన్నారు. అందరూ దళితులు ఏ వర్గంలో ఉన్న వారు అయిన ఇది గుర్తుంచుకోవాలని తెలిపారు.

## పూలచెర్ల గజగౌరీ ఉత్సవాల్లో రాతి దూలం లాగుడు పోటీలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని పూలచెర్ల గ్రామంలో గజ గౌరీ ఉత్సవాల్లో భాగంగా శనివారం రాతిదూలం పోటీలు నిర్వహించగా 5058 అడుగులు దూరం లాగి మొదటి బహుమతి రూ.20వేలు జొన్నగిరి అద్దంకి మస్తాన్ యాదవ్ ఎద్దులు నగేష్ రెడ్డి, విజయకుమార్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకున్నారు. అలాగే రెండవ బహుమతి 4925 అడుగులు దూరం లాగి రెండవ బహుమతి రూ.15వేలు గురుస్వామి గోవిందవాడ ఎద్దులు. పూలచెర్ల గ్రామ ప్రజల చేతుల మీదుగా అందుకున్నారు. 4500 అడుగులు సమాన దూరం లాగి మాదవరాజు నాయుడు పులికొండ మరియు లింగదల్ ఎర్రిస్వామి ఎద్దులు బహుమతి రూ.7,500లు వెంకటరెడ్డి, బషీర్ చేతుల మీదుగా అందుకున్నారు. 4459 అడుగులు దూరం లాగి ఐదవ బహుమతి 3వేలు పెద్ద కౌకుంట్ల గాలి శీనప్ప ఎద్దులు. భీష్మ యువత చేతుల మీదుగా అందుకున్నారు. ఈ లాగుడు పోటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కనేకల్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వారికి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఉత్తమ కార్యకర్తగా ప్రశంసపత్రం అందుకున్న అనిల్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలో భాగంగా అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ని తెలుగుదేశం పార్టీలో పార్టీ బలోపేతానికి, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ఎనలేనటువంటి కృషిచేసిన కొంతమందికి ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రం లోకేష్ చేతులమీదుగా శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుందుర్పి మండల బిటీడీపీ మండల అధ్యక్షులు అనిల్ కి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రం అందుకున్నారు.

# అక్కడంతా ఆయనిష్టమే!

» మొదటి పేజీ తరువాయి

వేధింపులు, భౌతిక దాడులు ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. ట్రెజరీ నియంత ఆరాచకాలు, దౌర్జన్యాలు, భౌతిక దాడులకు భయపడి అక్కడ పనిచేయలేక బదిలీపై వెళ్లిన ఉన్నతోద్యోగులు ఎందరో ఉన్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఆ శాఖకు ఒక అరాచక శక్తిగా మారాడన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విమర్శలు గుప్పుమంటున్నాయి. సామ దాన దండోపాయాలు ఉపయోగించి అటు ట్రెజరీ, ఇటు ధర్మవరం ఎన్జీవో కు నాయకునిగా (అధ్యక్షునిగా) ఆయనే ప్రకటించేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు తెర లేపారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉన్నత, సాటి ఉద్యోగులపై బెదిరింపులు భౌతిక దాడులు..** ట్రెజరీ మరియు ఎన్జీవో అసోసియేషన్ తమ గుప్పెట్లోకి రావడంతో ఆయన అరాచక పర్వానికి హద్దు పద్దు లేకుండా పోతోంది. చిన్న పెద్ద తారతమ్యం అనేది చూడకుండా వారిపై పత్రికల్లో రాయలేని విధంగా బండ బూతులు తిడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ ట్రెజరీ నియంత గత ప్రభుత్వంలో సైతం ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేయి చేసుకునే స్థాయికి వెళ్లడంతో అక్కడున్న పలువురు ఉద్యోగులు వారించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఈ ట్రెజరీ నియంత పుట్టపర్తి లో పనిచేసేటప్పుడు అక్కడ ఉన్నత స్థాయి అధికారినీ సైతం తీవ్ర ఇబ్బందులు గురి చేయడమే కాకుండా మానసికంగా వేధింపులకు గురి చేసినట్లు సమాచారం. ఆ అధికారిని గ్రూప్ వన్ ఉద్యోగం సాధించి మొదటిసారిగా గెజిటెడ్ ఆఫీసర్ హోదాలో పుట్టపర్తిలో బాధితులు తీసుకున్నారు. ఈమెను నిత్యం వేధింపులకు గురి చేయడంతో సాక్ష్యాలతో సహ ఉన్నతాధికారులకు నివేదించినట్లు





తెలిసింది. ఈ నివేదిక ఆధారంగానే గత ఎన్నికల సమయంలో సస్పెండ్ చేయగా వాటి నుంచి తప్పించుకునేందుకు కుటుంబ ప్రభుత్వానికి సపోర్ట్ చేసినందుకు సస్పెండ్ చేశారంటూ ప్రచారం చేసుకున్నట్లు తెలుస్తోంది. అసలు విషయం తెలియక కూటం ప్రభుత్వం రాగానే సస్పెన్షన్ తొలగించి విధుల్లోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ధర్మవరం ఎన్జీవోహోమ్ లో పలువురిపై భౌతిక దాడులు..** ధర్మవరం ఎన్జీఓ హోమ్ లో పలువురు ఉద్యోగులపై బెదిరింపులు భౌతిక దాడులకు సైతం దిగినట్లు కొందరు ఉపాధ్యాయులు పేర్కొనడం గమనార్హం. అక్కడ పేకాట ఆడిస్తూ భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పేకాట క్లబ్ కొచ్చిన వారంతా ఈయన అదుపు ఆజ్ఞల్లో ఉండి పేకాట ఆడాల్సి ఉంటుంది. ఈ ట్రెజరీ నియంత ఎంత సమయం కేటాయిస్తే ఆ సమయంలోనే ఆడాల్సి ఉంటుంది. అందుకు విరుద్ధంగా ఎవరైనా ధిక్కరించినా ఆయన నుంచి చివాట్లు బెదిరింపులు భౌతిక దాడులు తప్పవు. బదనపల్లికి చెందిన ఉపాధ్యాయునిపై, అదేవిధంగా తిప్పేపల్లికి చెందిన మరో వ్యక్తిపై తోటి ఉద్యోగుల ముందే భౌతిక దాడులకు దిగడంతో అందరూ నివ్వెరపోయే పరిస్థితి అక్కడ ఏర్పడిందనీ ధర్మవరానికి చెందిన ఉపాధ్యాయుడు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ ట్రెజరీ నియంత అరాచక పర్వాన్ని చూస్తుంటే ఇక్కడ ప్రజాస్వామ్యం ఉందా లేదా బ్రిటీష్ పాలలో ఉన్నామా అన్న సంశయం కలుగుతోందని పలువురు వ్యాఖ్యానించడం విశేషం.

## ప్రజలను బెదరగొడుతున్న గోమాతలు... పట్టించుకోని సంరక్షకులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలో గల ఆవుల యజమానులు తమ ఆవులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని అలా చేతకాని పక్షంలో విశ్వహిందూ పరిషత్తు గోశాలకు తరలిస్తామని సూచించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ భారతదేశంలో ఆవులకు (గోవులకు) ప్రత్యేకించి హిందూ సనాతన ధర్మంలో సకల దేవతలు కొలువైన ప్రత్యక్ష దైవంగా భావిస్తూ ఉన్నాము, అయితే మన కనేకల్ పట్టణము నందు ముఖ్య రహదారుల్లో, రోడ్లకు అడ్డంగా మరియు చిరు వ్యాపారుల దుకాణాలపైకి ఆహారం కోసం వెళుతూ ఉన్నాయి. మరియు ద్విచక్ర వాహనాలలో ఏమైనా ఆహార పదార్థాలు ఉంటే వాటికోసం ఆహార పదార్థాలను మరియు వాహనాలను కొద్దివరకు ధ్వంసం చేస్తూ ఉన్నవి మరియు గోవులు ఈ యొక్క రోడ్ల పైన ఎప్పుడైనా పోట్లాడినప్పుడు తోపులాటలో చిన్నపిల్లలు మరియు వయోవృద్ధులు గాయపడిన సంఘటన కూడా ఉన్నవి, ఇక్కడ తిండికోసం రోడ్లలో ఉండు చెత్త చెదారంకవర్లు ప్లాస్టిక్ పేపర్లవంటివి కూడా తింటూ గోవులు కూడా అనారోగ్య పాలు అవుతున్నాయి. కావున గోవుల యొక్క యజమానులు తమ గోవులను తమ ఇంటి వద్ద సంరక్షించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఒకవేళ ఎవరైనా గోవుల యొక్క యజమానులు వారి గోవులను సంరక్షించుటకు స్తోమత లేకపోతే విశ్వహిందూ పరిషత్ వారికి తెలియజేస్తే వారు సదరి గోవులను గోశాలలకు తరలించామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి అధ్యక్షుల రవి, నాగరాజు, మణికంఠ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొల్లాపురంలో కోటి సంతకాల సేకరణ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని సొల్లాపురం గ్రామమునందు కోటి సంతకాలు కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పార్టీ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు జగనన్న ప్రవేశపెట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసం ప్రయత్నాన్ని ఆపేందుకు ప్రజల నుండి కోటి సంత కాలు తీసుకొని గవర్నర్ కి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నారి ఉషారాణి, రచ్చ మర్రి హళ్ళి, నాగరాజు, మండల కన్వీనర్ అనుబంధ విభాగం అధ్యక్షులు, సర్పంచులు, వైఎస్ఆర్పిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు



కంబదూరు, మేజర్ న్యూస్ : శ్రీ భక్తి కనకదాసు విగ్రహ ఆవిష్కరణ భాగంలో శ్రీ భక్తి కనకదాసు జయంతి శుభ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పర్యటన సందర్భంగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, ఆర్థిక సహకారంతో, లోకేష్ పర్యటనకు, వచ్చిన ప్రజలు, కార్యకర్తలు, కురుబ సోదరులకు భారీ స్థాయిలో భోజన సదుపాయం కల్పించారు. కంబదూరు మండలంలోని 42 గ్రామాల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతృప్తిగా భోజనం చేసి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి కంబదూరు మండలం టీడీపీ తరుపున టిడిపి మండల కన్వీనర్ కే.శివన్న, సింగల్ విండో అధ్యక్షులు పి.బాబయ్య, క్లస్టర్ బాధ్యులు నాగరాజు, తిమ్మరాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజ కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తి కనకదాసు జయంతి సందర్భంగా అన్నం వడ్డించిన డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు మెకానిక్ రఫీ



కంబదూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గంలో జరిగిన శ్రీ భక్తి కనకదాసు విగ్రహావిష్కరణ సందర్భంగా కంబదూరు మండలం డీలర్ల సంఘం ఆధ్వర్యంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు మెకానిక్ రఫీ, మండల ఉపాధ్యక్షులు తిమ్మాపురం మారుతి, మార్కెట్ యార్డ్ బాగేపల్లి రాజా ప్రజలకు అన్నం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుగంధర్, సెల్ పాయింట్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొని ప్రజలకు అన్నం వడ్డించడం జరిగింది.

## నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, ఎంపీపీ సునీత



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన భక్త కనకదాస 538 వ జయంతి ఉత్సవాలు, అనంత పురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఏర్పాటుచేసిన కాంస్య కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడానికి విచ్చేసిన ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను శనివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం ఎంపీపీ దాసరి సునీత, బుక్కరాయ సముద్రం ఎంపీటీసీ సభ్యులు రాచమల్లు ఎర్రమ్మ, మూల ఆది శేషమ్మ, ఎర్రినాగమ్మ, గాయత్రి,నాగలక్ష్మి, శిరీష,పాల్గొన్నారు.





### అడ్డు అదుపులేని అక్రమ ఇసుక రవాణా..

# కన్నీరు పెడుతున్న రైతన్నలు..!

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతునే వుంది.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే నాధుడే కనిపించడం లేదని రైతన్నలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మొన్న రాచేపల్లి,నిన్న చీలేపల్లి,ఇప్పుడు తరిమెల ఇలా ప్రాంతాలు వేరైనా అక్రమ ఇసుక మాత్రం ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిపోతుంది.తాజాగా మండలంలోని తరిమెల సమీపంలోని పెన్నానది నడిఒడ్డున నూతన బ్రిడ్జి సమీపంలో అక్రమ ఇసుక రవాణా చేయడానికి కొందరు హిటాచీ సహాయంతో రోడ్డు ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాత్రి 10.30 నుండి ఉదయం 6గంటల వరకు అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని సమీప ప్రాంతానికి చెందిన రైతన్నలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదేమిటని అక్రమ ఇసుక రవాణా దారులను నిలదీస్తే రైతన్నలను బెదిరించడంతో పాటు మీకు దిక్కున్న చోట పోయి చెప్పుకోండి తమకేమి భయం లేదని బెదిరిస్తున్నారని రైతన్నలు ఆరోపిస్తున్నారు.

ఇది ఇలాగే కొనసాగితే తమ పంటపొలాల బోరుబావులు ఎండిపోతాయని రైతన్నలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం అధికారులకైనా చెబుతామని ఫోన్లు చేస్తే కొందరు ఫోన్లు కూడా ఎత్తడం లేదనీ మరికొందరు అధికారులు ఫోన్ ఎత్తినా రైతన్నలకే ఎదురు ప్రశ్నలు వేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రైతన్నలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పుడప్పుడు కంటి తుడుపు చర్యగా పట్టుకోవడం ఫైన్లు వేసి వదిలి పెట్టడం జరుగుతోంది.ఇప్పటికైనా కనీసం జిల్లా అధికారులైనా స్పందించి పెన్నానది నుండి అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవాలని పలువురు రైతన్నలు కోరుతున్నారు.

## విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

**-పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలి**

**-జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులకు,గురుకుల ప్రిన్సిపల్స్‌కు రాష్ట్ర సెక్రటరి సత్యనారాయణ ఆదేశం**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని బీసీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లోని ప్రతి విద్యార్థిని, విద్యార్థిపై ప్రతి వార్డెన్, ప్రిన్సిపల్ నిరంతర పర్యవేక్ష ఉండాలని, ఆయా మండల కేంద్రాల్లోనే నివాసముండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ ఆదేశించారు. శనివారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహాల వార్డెన్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖలో జరుగుతున్న పథకాలు, కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమం, జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసి వసతి గృహాలు, మహాత్మా జ్యోతి బాపూలే బి.సి. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందించబడుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, పాఠశాల వాతావరణం, శిక్షణా కార్యక్రమాల అమలు పై సమగ్రంగా సెక్రటరి సత్యనారాయణ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తగిన పాఠ్య ప్రణాళికలు, అదనపు తరగతులు, మార్గదర్శక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోటీ దృక్పథం పెంపొందించడా నికి మాన సిక ఉత్సాహం కలిగించడానికి ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు.వసతి గృహాల శుభ్రత, భద్రత, నీటి సరఫరా, ఆహార నాణ్యత, హాజరు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రతి హాస్టల్ వార్డెన్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. హెడ్‌క్వార్టర్స్‌లో విధిగా నివాసం ఉండి, విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, అనుకోని సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా సంఘటన జరిగినట్లయితే, వెంటనే పై అధికారులకు నివేదించి, తక్షణ చర్యలు చేపట్టాలని సెక్రటరి సత్యనారాయణ బీసీ సంక్షేమ,గురుకుల పాఠశాలల అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డి. చంద్రశేఖర్ రాజు , డి.డి ఖుష్బూ కొఠారి , ఏబీసీడబ్ల్యూవోలు సుబాషిణి, రంగమ్మ, మస్తాన్, వార్డెన్లు అసోసియేషన్ సభ్యులు, వార్డెన్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## జెవివి అభివృద్ధిలో రోగప్ప పాత్ర కీలకం

**-మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా జన విజ్ఞాన వేదిక అభివృద్ధిలో మంత్రి గారి రోగప్ప ఎంతో కృషి చేశారని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు.జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగమేష్ నగర్ లోని జెవివి ఆఫీస్ లో మంత్రిగారి రోగప్ప సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వము,జన విజ్ఞాన వేదిక కలిసి నిర్వహించిన అక్షరాస్యత కార్యక్రమంలో తను ఎంతో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు."పల్లె సుద్దులు" అనే సాంస్కృతిక కార్యక్రమంలో రోగప్ప చాలా కీలకంగా వ్యవహరించే వారని అన్నారు. ఆయన మరణించారనే వార్త జీర్ణించుకోలేకపోయానని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ అన్నారు. అక్షరాస్యత కార్యక్రమం జయప్రదం చేయాలని ఉద్దేశంతో ఆనాడు ఊరూ రా సైకిళ్ల మీద తిరిగేవారమని, వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికీ పల్లె భాషలో చాలా సహజంగా మాట్లాడి ఎదుటి వాళ్లను నవ్వించడం ఆయనలో గొప్ప లక్షణమని తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు కె.పి.చిత్తప్పఅధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డా. ఆదిశేషు, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్,మాజీ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటరామిరెడ్డి మాజీ జిల్లా కార్యదర్శి కెంచా లక్ష్మీనారా యణ, జిల్లా నాయకులు జగ దీష్,అర్జున్ నాయక్,ప్రసాద్ రెడ్డి,తిరుపాల్,రామిరెడ్డి, రామకృష్ణ, ప్రసాద్, శాంతరాజు రాఘవేంద్ర,సింహాద్రి సమత నాయకురాలు నాగరత్న,శశికళ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు జీవితం లోకానికి స్ఫూర్తిదాయకం..

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జీవిత చరిత్ర ఈ లోకానికి స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు పిలుపునిచ్చారు. కనకదాసు జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని గుత్తి రోడ్డు కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబుతోపాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, రాష్ట్ర సహాయకార్యదర్శి డీకే రామలింగ, ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుల్లాయప్ప, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు మనోహర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ గౌడ్, భరత్, గౌతమ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు మాట్లాడుతూ.. భక్త కనకదాసు జీవితంలో ఎన్నో విశేషాలను నేటి ప్రజలు ఆయన అడుగుజాడలను నడుచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆనాడు ఆయనకు ఆయన భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడే సాక్షాత్తు దైవదర్శనం ఇచ్చిన గొప్ప వాగ్గేయకారుడని పేర్కొన్నారు. నేటి కురవ కులానికి ఆరాధ్య దైవంగా భావించడం మన అందరి అదృష్టం అని వారు పేర్కొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

బాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేష్, మారెప్ప, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులతో ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ నిర్వహకుడికి షోకాజ్ నోటిసు అందజేత



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : లైసెన్సు రద్దుపై నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ నిర్వాహకుడు హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టు సంబంధిత ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ నిర్వాహకుడికి నోటిసులు అందచేసి...గడువు ఇచ్చి.. వివరణ తీసుకుని తదుపరి చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులకు ఆదేశాలిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వుల మేరకు ఏడిఏ అల్తాఫ్ అల్తాఫ్ అలీఖాన్, ఏవో ఏ..వెంకటకుమార్ శనివారం ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంకు వెళ్లి నిర్వాహకుడికి మరోమారు షోకాజ్ నోటీసును అందచేసి సంతకాలు తీసుకున్నారు. నిర్వాహకుడి సంజాయిషీ తీసుకున్న తరువాత కోర్టు ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారులు తెలిపారు. అప్పటి వరకు ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువులు,పురుగుల మందుల విక్రయాలు జరపరాదని వ్యవసాయాధికారులను నిర్వాహకుడికి ఆదేశాలను జారీ చేశారు.

## మాయావతి కాలనీలో ఎంపీటీసీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**రాష్ట్రం లోని పేద్దల గురించి ఆలోచించే మహా నాయకుడు జగన్**

**రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ**



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రంపేట పంచాయతీలో ఉన్న మాయావతి కాలనీలో రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ నేతృత్వంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా ఆమె మాయావతి కాలనీలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద ప్రజల గుండెచప్పుడుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించి రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసి పేదలకు వైద్య విద్యను చేరువ చేయాలని భవిష్యత్తు దృష్టితో ఎన్నో కలలు కన్నారని తెలిపారు. వాటిని ఛిద్రం చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తోందని ఆమె తెలిపారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సాధించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలలో మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపి నాయకులు కార్యకర్తలు షేక్ షా వలి, , వెంకట్రాముడు, నాగరాజు, పాషావలి, అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి, పాల్గొన్నారు.



పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు అనంత పురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఆహ్వానించిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి,

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

## రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణకు ఘన స్వాగతం.. జిల్లా కలెక్టర్. ఓ. ఆనంద్..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయి శ్రీ భక్త కనసదాస 538వ జయంతో త్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణ అనంతపురం విచ్చేశారు. శనివారం నగరం లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.

## పుట్టపర్తిలో నారాలోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి సందర్భంగా, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కాంస్య కనకదాసు విగ్రహ ఆవిష్కరణ అనంతరం పుట్టపర్తి విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణమైన మంత్రి నారా లోకేష్ ను జిల్లా ప్రజాప్రతినిధులు,నాయకులతో కలసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వీడ్కోలు పలికారు. రానున్న రోజుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాను ఐటి హబ్ గా అభివృద్ధి చేస్తామని, ఆర్ డి టీ సంస్థకు సంబంధించిన ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పూర్తి చేసి సంస్థకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినందుకు నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంధుల ఆదర్శ కులాంతర వివాహం




అనంతపురం, మేజర్ న్యూస్: వారిద్దరూ దివ్యంగులు వారిని వేదమంత్రాల మధ్య విచ్చేసిన ఎంతో మంది అతిధులు, అంధుల మధ్య వారిద్దరిని ఒక్కటి చేసింది సాయి ట్రస్ట్ వివరాల్లోకి వెళ్ళితే లినెల్లూరు జిల్లాకు కలవాయి మండలం ఉయ్యాల పల్లె చెందినటువంటి పి.భాస్కర్ అంధుడు కుఅనంతపురం జిల్లా కుందుర్పి మండలం కుందుర్తి గ్రామం కు చెందిన జి .హనుమ్మక్క అంధురాలు అనే యువతి కి సహకరంతో ఈ దినం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్ లోని శివ బాలయోగి ఆశ్రమం నందు వివాహం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాట్లాడుతూ బాహ్య సౌదర్యం కన్నా అంతర్ సౌదర్యం ఎంతో ముఖ్యం అని నూతన వధూవరులు ఇద్దరు కులాలు, వేరైనప్పటికీ పరస్పర అవగాహనతో ఒక్కటి కావడం అభినందనీయం అని, ఇటువంటి ఆదర్శ వివాహం చేసిన సాయి బాబా కల్పించారని వధూవరులు ఇద్దరు ఒకరినోక్కరు అర్థం చేసుకొని సుఖ శాంతులతో జీవించాలని ఆయన కోరారు. తెలుగుదేశం తెలుగు మహిళ అధ్యక్షురాలు మాజీ మేయర్ స్వరూప మాట్లాడుతూ మతం కన్నా మానవత్వం మిన్న అని ఈనాడు ఎంతో మంది అన్ని అవయవాలు బాగుండి ఉన్నత చదువులు చదువుకొని వారి మధ్య అవగాహనా లేకపోవడంతో విడాకులు తీసుకుంటున్నారని కాని వీరిద్దరూ ఒక్కరి నొక్కారు అర్థం చేసుకొని ఈ ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ ట్రస్ట్ ద్వార 105మందికి వివాహాలు జరిపించమని వీరిద్దరి కులాలు అంగవైకల్యాము ఇవేవి పట్టించుకోకుండా ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమని ఆమె అన్నారు. అనంతరం వైష్ణవ సాంప్రదాయం లో వీరికి మాంగల్య ధారణ చేసారు. అనంతరం వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ను నూతన వధూవరులకు అందించారు.చిన్న జీయర్ స్వామివారి శిష్యులు మరియు తాడిపత్రి చింతల వెంకటరమణ స్వామి దేవాలయం అర్చకులు శ్రీనివాస దేశీకన్ వారి వైదిక వైష్ణవ సాంప్రదాయంలో వివాహం జరిగినది. ఈ వివాహానికి శ్రీమతి రుక్మని డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి మరియు వారి మిత్రులు సౌత్ ఆఫ్రికా చెందిన దివాకర్ రెడ్డి మాంగల్యం, వస్త్రాలు మరియు ఇతర వివాహ ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర వలి ఆశ్రమ నిర్వాహకులు విజయ్ టి సి జయచంద్ర రెడ్డి సరస్వతమ్మ ఇనుగూరు సుబ్బరాయుడు శోభారాణి శివ బాలయ్య ఆశ్రమ అధ్యక్షులు జూటూరు అరవింద్ కార్యదర్శి మల్లికార్జున కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా ప్రజలకు మా కుటుంబం రుణపడి ఉంటుంది

▸▸ మొదటి పేజీ తరువాయి



అలాంటి ఆర్డిటిని మేమే కాపాడుకుంటామన్నారు. ఆర్డిటి ని రాబోయే రోజులు ముందుకు తీసుకెళ్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలను అన్ని విధాలుగా కృషి చేస్తామని, బీసీలను బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. కనకదాసు పండుగ జరుపుకోవడం నా అదృష్టమని, ప్రజల్లో దైవభక్తిని పెంచి, శ్రీకృష్ణుని తన వైపు తిప్పుకున్న మహా గొప్ప వ్యక్తి కనకదాసు అని అన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు తన సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పుడు పరిశ్రమలు తెస్తున్నామని, జిల్లాలో ఆర్టికల్చర్ కు సహాయం అందిస్తామన్నారు. కరువు జిల్లాకు కార్లు పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసినప్పుడు, అన్ని కులాల సభ్యులతో కలిసి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. చెప్పిన పనిని నెరవేర్చడం నా లక్ష్యం అని నారా లోకేష్ అన్నారు. మా తాత ఎన్టీఆర్ ను మూడుసార్లు శాసనసభకు జిల్లా ప్రజలు పంపించారని, అదేవిధంగా మా మామలను హరికృష్ణ, బాలకృష్ణను మూడుసార్లు గెలిపించి శాసనసభకు పంపిన గొప్ప నేల అనంతపురం అని నారా లోకేష్ అన్నారు. కురుబ కమ్యూనిటీ సంక్షేమ కార్యక్రమాల కోసం 300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గొర్రెల కొనుగోలు సబ్సిడీ రుణాలు బీమా కూడా 50% సబ్సిడీతో నాలుగు లక్షల వరకు రుణ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత వైసిపి హాయంలో చీకటి రాజ్యం గా రాష్ట్రం ఏర్పడింది అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అక్రమాలు, భూకబ్జాలు దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి ఏమీ లేదన్నారు. అసంపూర్తిగా నిలిచిన కురుగుల భవనాలను వచ్చే 12నెలల్లో పూర్తి చేస్తామన్నారు. పంచాయతీరాజ్ మంత్రి పవన్ అన్న ఆవుల కోసం షెడ్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. యువగలంలో ప్రజలకు యువతకు ఇచ్చిన మాట వాగ్దానాలను గుర్తు పెట్టుకున్నానని, నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. కురబలకు బీమా పథకాన్ని ఎలా అమలు చేయాలో పరిశీలన చేస్తున్నామన్నారు. గొర్రెలకు మేత,భూములు, దాన,మందులు, షెడ్లు వంటి సమస్యలను కురబ సోదరులు నా దృష్టికి తెచ్చారన్నారు. వాటన్నిటిని ప్రజా ప్రభుత్వం తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తుందని నారా లోకేష్ అన్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన కొనసాగుతుందని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు నిత్యం కృషి చేస్తున్నామని కనకదాస్ సర్కిల్ బహిరంగ సభలో నారా లోకేష్ అన్నారు. నారా లోకేష్ రోడ్ షో బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో యువత మహిళలు ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో, పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అసెంబ్లీ నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ, సమన్వయా కర్త, తలారి రంగయ్య, ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కురుబ కుల బంధావులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఘనంగా 538వ శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలను నిర్వహించినారు. కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ భక్త కనకదాసు చిత్ర పటానికి మాజీ ఎంపీ, అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, కురుబ కులస్తులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పలు మండలాల వైసీపీ నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అనంతపురం అర్బన్ మరియు గుంతకల్లు, అసెంబ్లీ నియోజకవర్గాల (అబ్జార్వర్) ఇంచార్జ్ బోయ తిప్పేస్వామి, మండల కన్వీనర్లు, ఐ సుదీర్ బాబు, కె హనుమంత రాయుడు, గోళ్ళ, సూర్యనారాయణ, ఎం ఎస్ రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, గొల్ల, హనుమంతరాయుడు, మున్సిపల్ చేర్మెన్, రాజ్ కుమార్, కురుబ మాజీ వాల్మీకి స్టేట్ డైరెక్టర్, కె. పాలక్ష్మి,వికులాంగుల విభాగం, అధ్యక్షులు, పాతలింగ, లీగల్ సెల్, అడ్వైకెట్, హనుమంత రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చేర్మెన్, బిక్కి నాగలక్ష్మి, కుందుర్పి మండలం, మాజీ ఎంపీపీ వై రామన్న కుమారుడు, వై రమేష్, దుబ్బాయాల్లప్ప సుబ్రహ్మణ్యం, గుండప్ప, లచ్చన్న, తెనగల్లు సర్పంచ్, వెంకటేష్, మహంతపురం సర్పంచ్, జగన్, కుందుర్పి సర్పంచ్ రామమూర్తి, మహంతపురం, ఎంపీటీసీ, డాక్టర్ ఈరన్న, మండల కురుబ సంఘం అధ్యక్షులు, గౌరీ శ్రీ, గోపాల్, నియోజకవర్గం చేనేత విభాగం, అధ్యక్షులు, శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, మఠం భీమప్ప,దొడగట్ట నారాయణ, తలారి సత్తి, మాజీ మార్కెట్ యార్డ్, డైరెక్టర్, లింగప్ప,ఎస్ సి సెల్, అధ్యక్షులు, తిప్పేస్వామి, మాజీ సర్పంచ్, తిప్పేస్వామి, వార్డ్ మెంబర్ శిర్ల మంజునాథ, స్టూడియో, గోపాల్, నాగభూషణ, హనుమంత, శేఖరప్ప, వివిధ మండల ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, కురుబ కుల బంధావులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు

### ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ హామీ ఇవ్వడంపై హర్షం

### భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### కురుబ కులస్తులకు వరాలు జల్లు కురిపించారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కోసం కృషి చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కళ్యాణదుర్గం లో జరిగిన భక్త కనకదాసు జయంతి ఉత్సవంలో ఆయన మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, టిడిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప తత్వవేత్త, సంఘసంస్కర్త అయిన కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉంటుందన్నారు. కురుబలు ఆర్థికంగా సామాజికంగా ప్రాధాన్యత కల్పించారన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్రలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని ఆరోజే హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భక్త కనకదాసు రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇస్తామని చెప్పడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారికి మరిన్ని హామీలు ఇచ్చారన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తీవ్రమైన సమస్యగా మారిన సమయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఇప్పుడు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తో పాటు ఆ సంస్థకు మరింత ప్రోత్సాహం ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం సేవ చేసేవారికి, పేదల పక్షాన నిలబడుతుందని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా శ్రీ భక్తి కనకదాసు 538వ జయంతి



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం ఒంటా రెడ్డి పల్లి గ్రామంలో కురుబ కులస్తులకు ఆరాధ దైవ శ్రీ భక్తి కనకదాసు 538వ జయంతి కురువ కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి శ్రీ భక్తి కనకదాసు గ్రహానికి పూలమాలవేసి శ్రీ భక్తి కనకదాసు జయంతి కురుబ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆయన కర్ణాటకకు చెందిన ఓ మహాకవి, ఈయన ఎన్నో పుస్తకాల రాశారు అందరి గుండెల్లో ఒక దేవుడులో నిలిచాడు. ఆయన ఒక మహాకవి కాబట్టి ఒక సంగీత కళాకారుడు ఆయనకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా కురుబ కులస్తులు కురుబ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ పర్యటన

**ముని్సపాలిటీ ఆదర్శ ముని్సపాలిటీగా తీర్చిదిద్దుతాం.**

**మీడియా సమావేశంలో చైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.**

**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన మడకశిర ముని్సపాలిటీని అదేవిధంగా రూరల్ గ్రామాలను స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అభివృద్ధి చేస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. స్థానిక పట్టణ పరిధిలో ఉన్న డంప్ యార్డును శనివారం చైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణంలోని 13, 14 వార్డులలో వారు సందర్శించారు. ప్రధానంగా 13,, 14 వ వార్డులు కొండకు అనుకొని ఉండడంతో టాయిలెట్ల సమస్యతో మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారంగా వార్డులలో టాయిలెట్లను ఏర్పాటు చేసి పైప్ లైన్ అనుసంధానం చేసి 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్ పట్టాభిరామ్ వార్డులలోని మహిళలకు సూచించారు.. అనంతరం స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,దళిత వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడి వారి అభివృద్ధికై పాటుపడిన వ్యక్తి ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజుని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ముని్సపాలిటీల అభివృద్ధి శూన్యమన్నారు. గత ప్రభుత్వంలో కొన్ని వేల టన్నుల చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించలేదన్నారు. పరిశుభ్రతను పాటించని ప్రభుత్వంగా గత ప్రభుత్వ




నిలిచిందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముని్సపాలిటీ అభివృద్ధి, డ్రైనేజి, రహదారుల అభివృద్ధి అదే విధంగా గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పట్టణ సమీపంలో ఉన్న. 2ఎకరాల డంపింగ్ యార్డును అభివృద్ధి చేసి అందులో అన్ని సౌకర్యాలతో పార్క్ ను ఏర్పాటు చేస్తామని అదేవిధంగా క్రీడలను ప్రోత్సహించే విధంగా క్రీడ మైదానాలను ఏర్పాటు చేస్తామన్నారు. ముని్సపాలిటీలో చెత్త ను తరలించేందుకు విద్యుత్ వాహనాలను ఏర్పాటు చేసి, ప్రతి ఇంటినుండి చెత్త సేకరించే విధంగా తగు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా స్వచ్ ఆంధ్ర కార్పొరేషన్ ధ్వారా మడకశిర కు వెస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.,గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ నిర్మూలన, గ్రామపంచాయతీకి ఒక స్వచ్ఛ రథం ను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా శానిటేషన్ కార్యక్రమాలను చేపడతామన్నారు. అనంతరం గొల్ల హాట్టి గ్రామంలో టాయిలెట్ల సమస్యను పరిష్కరించాలని చైర్మన్ పట్టాభిరామ్ కు ఎమ్మెల్యే వినతి పత్రం ద్వారా విన్నవించారు. సమస్యను విన్న ఆయన త్వరలోనే సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపడతామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ముని్సపాలిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి

**కనకదాసు విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి సవిత**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర పండుగగా కురుబ కుల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు 538 వ జయంతి సందర్భంగా పెనుకొండ పట్టణంలో శనివారం కురుబ కులస్తులు, కూటమి నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి కనక దాసి విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖల మంత్రి సవితమ్మ పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర పండుగగా భక్త కనకదాసు జయంతి నిర్వహణకు శాశ్వత జీవో విడుదల సందర్భంగా కురుబల హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్ కు మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విలువలను ఆచరణలో చూపిన మహనీయుడు శ్రీభక్త కనకదాసు

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి.మేజర్ న్యూస్:** కీర్తనలతో సమాజాన్ని జాగృతం చేసి, ఉత్తమ సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డ శ్రీ భక్త కనకదాసు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు.శ్రీ భక్త కనకదాసు భక్తుడు మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం, సత్సంగత, సేవ అనే విలువలను ఆచరణలో అని, ఆయన జీవితం మన అందరికీ మార్గదర్శకం కావాలన్నారు. శ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు సంగీతం, సాహిత్యం లోని ఆధ్యాత్మికత మనసును మేల్కొలుపుతుందన్నారు.

# ఘనంగా శ్రీ కనకదాసు జయంతి వేడుకలు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హిందూపురం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద శ్రీ కనకదాసు విగ్రహం సమక్షంలో 538వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ భక్తి, సమానత్వం, మానవతా విలువలకు శ్రీ కనకదాసు గారు ప్రతీకగా నిలిచారని అన్నారు. కూటమి ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహించాలన్న నిర్ణయానికి బీజేపీ శాఖ ధన్యవాదాలు తెలిపింది. కార్యక్రమంలో ఆదర్శ్ కుమార్ నల్లపేట, కె.వి. చలపతి, శంకర్, టికే బాబు, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను, ఎరువుల దుకాణాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల లోని పెడపల్లి రాష్ట్ర సేవ కేంద్రం పరిధిలో కరిప్ లో సాగు చేసిన వడ్డీ వెంకటాద్రి ,నరసింహప్ప, మాదినేని వేణుగోపాల్ ,వరి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి బి రాము నాయక్ సూపర్ చెక్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పెడపల్లి గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలు జిల్లా వ్యవసాయ అధికారి వి. రాము నాయక్ తనిఖీ చేశారు .రైతులకు ఎరువులు , పురుగుమందులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కు మాత్రమే అమ్మాలని సూచించారు. ఎరువుల దుకాణంలో ధరల పట్టిక ఉంచాలి తెలియజేయడం జరిగినది . రికార్డ్స్ లను తనిఖీ నిర్వహించారు .ఎరువులు ,పురుగుమందులు ఎక్కువ రేటుతో అమ్మినట్లయితే శాఖపరమైన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అని సూచించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఆనంద్ నాయక్ , రైతు సేవ కేంద్ర సిబ్బంది ధనుంజయ పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆలయ శుద్ధి, అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక పూజలు తో పాటు దూపదీప నైవేద్యాలను సమ ర్పించారు. విచ్చేసిన భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామివారి కృపలో పాత్రులయ్యారు. కార్తీక మాస శనివారం సందర్భంగా ఆలయాలు కిటకిట లాడాయి. శ్రీరామ నామ స్మరణతో భక్తాదులు ఆధ్యాత్మికతలో ఆశీనులయ్యారు.

# ఘనంగా అద్వాని 98వ జయంతి వేడుకలు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హిందూపురంలో పార్టీ సీనియర్ నేత, దేశ మహానేత లాల్ కృష్ణ ఆద్వాణీ 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఆద్వాణీ గారు సద్భావన, పారదర్శకత, దేశభక్తి, నైతికతకు ప్రతీకగా నిలిచారని, ఆయన క్రమశిక్షణ, నిజాయితీ, దేశసేవా తత్వం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదర్శ కుమార్ నల్లపేట, స్థానిక నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమం పోస్టర్ను ఆవిష్కరించిన ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్ నందు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నవంబర్ 12న బుధ వారం నిర్వహించే ప్రజా ఉద్యమం కు సంబంధించిన పోస్టర్ను జిల్లా అధ్యక్షు రాలు ఉషశ్రీ చరణ్ విడుదల చేశారు. 12న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతి రేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతాష్ఠితకంగా చేప ట్టిన వైయ స్సార్సీపీ ప్రజా ఉద్యమంపోస్టర్ ను ఆవిష్కరిం చామని మాజీ మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి విభాగం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, పెనుకొండ నియోజకవర్గం లోని మండలాల ప్రజా ప్రతి నిధులు, వైసిపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఈనెల 11న నిర్వహించే సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ మహాస భలను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు తెలిపారు. కామ్రేడ్ నాగరాజు అధ్యక్షతన జిల్లా సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్, 12 స్టాక్ పాయింట్ల నుండి ఇద్దరు చొప్పున బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతపురం జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర మహాసభ కు ప్రతి పాయింట్ నుంచి ఇద్దరు చొప్పున హాజరయి మన కార్మికుల సమస్యల పై గళం విప్పాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని .ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా వచ్చిన సి ఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిఓబులు మాట్లాడుతూ మనుషులు మారుతున్నా రు తప్ప ప్రభుత్వాల విధానాలు మారలేదని ,నిరంతరం ప్రజలకు ఆహార ధాన్యాలు సరఫరా చేసే కార్మికులకు సంక్షేమ చట్టాలు అమలు చేయాలని ,గత 5 సంవత్సరాలుగా చనిపోయిన వారికి పరిహారం ఇవలేదని ,బకాయిలు వెంటనే ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .అనంతరం కార్మికులు సివిల్ సప్లయ్ రాష్ట్ర మహాసభ కరపత్రాలు విడుదల చేశారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన కండక్టర్



**కదిరి, మేజర్ న్యూస్:** తాను చదివిన ప్రభుత్వ స్కూల్ లోని పేద విద్యార్థులకు ప్రతి ఏటా 50 మందికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున కదిరి డిపో కండక్టర్ తోట శ్రీధర్ ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. అన్నమయ్య జిల్లా ములకులచెరువు లోని ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఇందుకు రూ.25వేలు అందించారు. ఆర్టీసీ సంస్థలో రికరింగ్ డిపాజిట్టు చేసుకుని, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అలాగే ఆర్టీటీ సంస్థ లోని దివ్యాంగులకు తన జీతం లో రికవరీ చేస్తుంటాడు. కదిరి డిపో నందు ఉత్తమ కండక్టర్ గా విధులు నిర్వర్తించడమే కాకుండా, సమాజ సేవలో సైతం కలియుగ కదిరి డిపో కండక్టరుగా శ్రీధర్ సేవలతో అందరి ప్రేమాభిమానాలు పొందుతున్నారు. శ్రీధర్ సేవలను కదిరి డిపో మేనేజర్ బి.మైనోద్దీన్, విశ్రాంత అసిస్టెంట్ డిపో మేనేజర్ హరి మోహన్ తదితరులు ప్రశంసించారు.

# ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో కనకదాసు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మాజీమంత్రి మాల గుండ్ల శంకర నారాయణ, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య పాల్గొన్నారు. పట్టణములోని ఎల్సీకపురంలో గల యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపము నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, సాయిబాబా గుడి మీదుగా కళాజ్యోతి సర్కిల్ కి చేరుకున్నారు. అక్కడ ఉన్నటువంటి కనకదాసు విగ్రహాన్ని వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం బాణసంచాలతో కాల్చి సంబరాలను జరుపుకున్నారు. తదుపరి కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో గురవయ్యలు కోలాటాలు చేస్తూ నృత్యాలు చేసిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మాజీ మంత్రి శంకర్ నారాయణ, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణమండపం అధ్యక్షులు మాలకొండ మల్లికార్జున మాట్లాడుతూ కుల వివక్ష అన్యాయముకు నిండిన కాలంలో మానవత్వం అనే పవిత్ర మంత్రాన్ని సమాజానికి అండగా నిలిచారన్నారు. కనకదాసు చూపిన మార్గంలో అందరూ కలిసికట్టుగా ఐక్యమత్తంగా నడవాలని వారు పిలుపునిచ్చారు. తదుపరి అన్నదాన కార్యక్రమానికి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మొత్తం మీద జయంతి వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కురుబ కళ్యాణ మండపం కార్యదర్శి బలరాం, నాయకులు గవ్వల నారాయణస్వామి, పూజారి నరసింహులు, గవ్వల బాబు, కోటి వెంక టేష్, పోతుకుంట రమేష్, అద్ర మహేష్, గొట్లూరు శివయ్య, గిరక నాగేంద్ర, గిరక నారాయణస్వామి, కాపాడమేశ్వరయ్య, నాగభూషణం, గవ్వల ఆది, టీచర్ గోవిందు, కోటి సంజీవ్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడులో ఘనంగా భక్త కనకదాసు జయంతి

**-గొర్రెల కాపరుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి**
**-మండల కన్వీనర్ పంపు కొండప్ప**



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల కేంద్రంలోని రాప్తాడులో కురుబ కుల బాంధవుడు భక్త కనకదాస 538 వ జయంతి ఉత్సవాలను కురుబ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా భక్త కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు ఎంతో గొప్ప మహనీయుడని , దైవంశ సంభూతుడని అలాంటి మహనీయుని జయంతిని ప్రభుత్వం లాంఛనాలతో నిర్మించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కురుబ కులస్తులంతా ఐకమత్యంతో ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. గుడికట్ల పూజారులకి ప్రభుత్వం గౌరవ వేతనం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గొర్రెల కాపరుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలనీ,గొర్రెల కాపరులు అడవులకు మేపులకు వెళుతున్నప్పుడు క్రూర మృగాలు ,దొంగల బారిన పడి నష్టపోయిన సందర్భాలు చాలా ఉన్నాయని, వారి రక్షణ కొరకు ప్రభుత్వం షరతులతో కూడిన లైసెన్సుల తుపాకీ లను మంజూరు చేయాలన్నారు .
ఈ కార్యక్రమంలో ఆముదాల కుల్లాయప్ప , విశ్వనాథ్ , దండు వన్నూరప్ప , పామాల ఎర్రి స్వామి , అంగడి సీనప్ప , గవ్వల మహేష్ , గంజి నాగేంద్ర , బీరన్న , రంగన్న ,కొండూరు బీరన్న , దండు శీను, ఇటికన్నాలు ,చిరుతల నాగేంద్ర ,బుల్లె ఉజ్జినప్ప , చిల్లర పెద్ద సుబ్బయ్య, గంగలకుంట కృష్ణ తదితర గ్రామ కురుమ కులస్తులు పాల్గొన్నారు .

## ఆర్డిటిని కాపాడాం..
## ఇక మరింత ప్రోత్సహిస్తాం..

**మంత్రి లోకేష్ ప్రకటనతో అనంతవాసుల్లో వెల్లివిరిసిన సంతోషం..**




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి ఐదున్నర దశాబ్దాలుగా అనంత జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థ అందిస్తున్న సేవలు ఎనలేనివి. కరవు జిల్లాలో విద్య వైద్యం, వ్యవసాయం, క్రీడలు, హౌసింగ్, మహిళా సాధికారత స్వయం ఉపాధి రంగాలలో విశేష సేవలు అందిస్తూ ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగమైంది. కొన్ని కారణాలవల్ల ఆర్ డి టి లైసెన్స్ పునరుద్ధరణలో ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో తానే స్వయంగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో పలుసార్లు చర్చించి సమస్యను అధిగమించడంతో పాటు లైసెన్స్ ను పున రుద్ధరించామని కళ్యాణదుర్గం భక్త కనకదాసు విగ్రహ ఆవిష్క రణ సభలో మంత్రి నారా లోకేష్ ఆర్డిటి గురించి ప్రస్తావిం చారు. ఆర్డిటి లైసెన్స్ పునరుద్ధరించాం.. ఇక ఆర్డిటి సేవలను మరింత ప్రోత్సహిస్తామని చేసిన ప్రకటనతో అనంతవాసుల్లో సంతోషం వెల్లి వెరిసింది. కూటమి ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నారా లోకేష్ ఆర్ డి టి కి అండగా ఉంటారని పునరుద్ఘాటించడంతో అభిమానులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నారు.

## రెవెన్యూ క్రీడల నిర్వహణకు
## ఎన్ టి పి సి విరాళం ..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** అనంతపురం జిల్లా ప్రధాన కేంద్రంలోని ఆర్డిటిస్టేడియంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఉద్యోగులరాష్ట్రస్థాయి క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎన్టీపీసీ ప్రభుత్వ సంస్థకు చెందిన ఏ పీ ఎన్ హెచ్ ఏ ఎల్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను శనివారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి 5 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. నవంబర్ 7 ,8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాలు విజయవంతం కావాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ హరిత అమృత్ లిమిటెడ్ ప్రతినిధులు అలాగే ఆ సంస్థ కన్సల్టెంట్ జీవి విశ్వనాథ్, ఇంజనీర్లు అభిజిత్ రాంబాబులు తదితరులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు...



## ఘనంగా కనకదాసు జయంతి

**కురుబలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కురుబల ఆరాధ్య దైవం మహా భక్త కనకదాసు 538వ జయంతి భక్త కనకదాసు విగ్రహం వద్ద కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కనకదాసు విగ్రహానికి గంగాజలంతో స్వామివారి విగ్రహానికి అభిషేకం చేసి, గజమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సాహిత్యంతో సామాజిక విప్లవం సాధించవచ్చని నిరూపించిన మహానుభావుడు భక్త కనకదాసు అని, ప్రముఖ రచయిత, కవి, ఆధ్యాత్మికవేత్త భక్త కనకదాసు కుల దురహంకారంపై సాహిత్యమనే ఆయుధంతో పోరాడి సామాజిక విప్లవం తీసుకొచ్చారని, భక్త కనకదాసు గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు తెలిపారు. కేవలం కవి, గాయకుడు మాత్రమే కాకుండా సంఘసంస్కర్త, సమానత్వం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచారు. ఆయన రచనలు కేవలం దేశభక్తి గీతాలే కాదు, మానవతా విలువలతో నిండినవి. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కురబ సంఘం నాయకులు మరియు కురుబలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గృహిణి ఆత్మహత్య



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయి నగర్ కు చెందిన యశోద (36) కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయాన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని వన్ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మృతురాలు బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన భర్త యుగంధరకు చేదోడుగా ఉండేదని తెలిపారు. అనుకోకుండా కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు తీవ్రం కావడం విధి లేని పరిస్థితిలో, అధికమైన ఆవేశంలో ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. మృతురాలకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను సేకరించి కేసు నమోదు చేసుకున్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

**- ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణమునకు త్రాగునీటిని పార్లపల్లి నుండి పెద్ద మోటర్ల సహాయంతో ధర్మవరం తిక్క స్వామి గుడి వద్ద ఉన్న ఫిల్టర్ రేషన్ ప్లాంటుకు పంపింగ్ చేయడం జరుగుతుందని, విరిటరేషన్ ప్లాంటు నందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖకు కావడం వల్ల పూర్తిగా కాలిపోవడం జరిగిందని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ 9వ తేదీ ఆదివారం పట్టణములో నీటి సరఫరా ఉండదని తెలిపారు. కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేసి పట్టణములో త్రాగునీటిని తిరిగి సరఫరా చేస్తామని వారు తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని తెలిపారు.

## నారా లోకేష్‌కు
## ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి సందర్భంగా కళ్యాణ దుర్గంలో ఏర్పాటు చేసిన కాంస్య కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, జిల్లా ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొనడం జరిగింది.రానున్న రోజుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాను ఐటి హబ్ గా అభివృద్ధి చేస్తామని,ఆర్డీటీ సంస్థకు సంబంధించిన ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పూర్తి చేసి సంస్థకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినందుకు మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 5కె రన్ కార్యక్రమం

## దేశభక్తి, ప్రకృతి పరిరక్షణపై అవగాహన

కదిరి, మేజర్ న్యూస్: వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేకంగా శనివారం 5 కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్కుమార్ రెడ్డి మాట్లా డుతూభారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడానికి దేశ యువతలో స్వాతంత్ర భావన, దేశభక్తి జ్వాలను రగిలించిన గీతం వందేమాతరమేనని గుర్తు చేశారు. ఈ గీతాన్ని రచించిన బంకిమ్ చంద్ర చటర్జీ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారని తెలి పారు. "ప్రతి పౌరుడి లో దేశభక్తి భావన ఉండాలి. విద్యార్థులు, యువతరం ఈ దేశం పట్ల అంకితభావంతో జీవించి, దేశం కోసం కృషి చేయాలి" అని సూచించారు. దేశం లోని సహజ వనరులు మన జీవనానికి ఎంతో అవసరమని, వాటిని సద్వినియోగం చేసు కుంటూ ప్రకృతిని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. నేటి సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తున్న ప్పటికీ, పర్యావరణ



పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చింతా శరత్ కుమార్ రెడ్డి తుమ్మల కొండలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి స్వామి వారి ఆశీ ర్వాదం పొందారు. మొదట వచ్చిన టువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.కార్యక్రమంలో ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీ చైర్మన్ ఓబులేష్, న్యాయవాది ప్రభాకర్ రెడ్డి, హరీష్ కుమార్, భార్గవ్, మదన్, సురేందర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి రంగనాథ స్వామి వార్లకు కార్తీక మాస ప్రత్యేక పూజలు..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహల్లి లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు తిరుమల దేవరపల్లి కొండపై వెలసిన శ్రీ రంగనాథస్వామి వార్లకు కార్తీక శనివారం సందర్భంగా.. జమ్మానిపల్లి గ్రామ ప్రజలు ఆకు పూజ కట్టించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఫల పుష్ప,తీర్థ ప్రసాదాలు అన్నదాన వినియోగం చేశారు.ఈ కార్యక్రమం లో జమ్మానిపల్లి, గౌడనహల్లి, గ్రామాల భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా హిందూపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన వైసీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కురుబ దీపిక ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అపార భక్తితో భగవంతుడిని మెప్పించిన దాస శ్రేష్ఠ శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా సహజనిత కురుబ సోదరి, సోదరులకు కుల బాంధవులకు శ్రీ భక్త కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వేణు రెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ ఎ శివ, నియోజకవర్గ కురుబ కుల బాంధవులు, ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దొన్నికోట వైసిపి నాయకుడికి పరామర్శ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట గ్రామానికి చెందిన వైయస్సార్సీపి గ్రామ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యువ నాయకులు బసినేని సిద్ధార్థ ను శనివారం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ చిట్టి పాల ఆదినారాయణ రెడ్డి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు శనివారం దొన్నికోటలో ఆయన స్వగృహం వెళ్లి పరామర్శించారు. వారం రోజుల క్రితం ఓ శస్త్ర చికిత్స నిర్వహిం చుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని నాయకులు గ్రామానికి వెళ్లి పరామర్శించినట్లు తెలిపారు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయుడు, నాయకులు నాగరాజు నాయుడు, ఎం. రామకృష్ణ, రామకృష్ణ, చిన్న రాము, శంకర తదితర నాయకులు ఉన్నారు.

# హ్యాండ్ బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన పాత బాలాజీ పాఠశాల విద్యార్థి



నల్లమాడ, మేజర్ న్యూస్ : కదిరి ప్రభుత్వ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో సత్య సాయి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో నల్లమాడ పాత బాలాజీ పాఠశాలకు చెందిన ఈ వంశీకృష్ణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠ శాల కరస్పాండెంట్ పోలే వెంకటరెడ్డి, డైరెక్టర్ స్వర్ణల తను తెలిపారు. ఈ సందర్భంగా నే వారు మాట్లాడుతూ శనివారం కదిరిలో జరిగిన ఈ పోటీలలో వంశీకృష్ణ యాదవ తో పాటు మరి కొంత మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో నిర్వాహకులు ఏర్పాటు చేసిన పోటీలలో విజయం సాధించి పల్నాడు జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలలో ఈనెల 28 29 పాల్గొనన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాత బాలాజీ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు వంశీకృష్ణ ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజ యాలు సాధించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

# ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పట్నం నాగేష్ కురుబ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహానకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు కురుబలకు ఆరాధ్య దైవమని ఆయనతో కురుబ కులంనకే దేశ వ్యాప్తంగా మంచి పేరు,ప్రఖ్యాతలు వచ్చాయని తెలియజేశారు. కురుబ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషకం మని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్నం నాగేష్ పాండు, చిన్నలింగన్న, పట్నం నాగేంద్ర, జింకల వెంకటరమణ,పట్నం అంకన్న,బ్యాళ్ళ నాగులన్న, బండి వినోద్,శివ,బిల్లే ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించిన సర్పంచ్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీ. గొర్లవాండ్లపల్లి యందు ఉన్న నీటి సమస్యను ప్రజానీకం సర్పంచ్ సమీవుల్లా దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాలు మేరకు కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి గ్రామాల్లో పర్యటించి పరిష్కార దిశగా ప్రణాళికలు రూపొందించారు. సర్పంచ్ సమీవుల్లా పనులను పరిశీలించి సమస్యను పరిష్కరించారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ సమీవుల్లా, కార్యదర్శి నాగేశ్వరరెడ్డిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఏటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని వాటిని పరిష్కరించే విధంగా ముందుకు సాగుతామన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రధానం

ఏటీఎల్ కృష్ణ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక ఆర్డిటి కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఏరియా లెవెల్ ఆర్ట్ ఫెస్టివల్ లో విజేతలకు బహుమతి ప్రధానం చేసినట్లు ఆర్ డిటి ఏటిఎల్ కృష్ణ తెలిపారు. మండల వ్యాప్తంగా గల ఆర్డిటి సంఘం పాఠశాల నుండి పలువురు విద్యార్థులు హాజరయ్యారు. రంగోలి, హ్యాండ్ రైటింగ్, పెయింటింగ్, మట్టితో నమూనాల తయారీ న్యాచురల్ కాలేజ్, పేపర్ కటింగ్ విభా గాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కొన్సి లర్ పర్వీన్, సి ఓ లు కీర్తి శ్రీరాములు, రమణప్ప, సీటీలు నారాయణస్వామి సునీత దీప్లా నాయక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా ఆత్మీయ సభను విజయవంతం చేయండి..

## పోతుల సురేష్, సునీత పిలుపు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నేడు జరిగే ప్రజా ఆత్మీయ సభను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పోతుల సురేష్, మాజీ ఎమ్మెల్సీ సునీత పేర్కొన్నారు. పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో పోతుల సురేష్, సునీత లు ఈ మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం మూడు గంటలకు జిల్లా కేంద్రం పుట్టపర్తిలో సత్యమ్మ కూడలిలో జరిగే ప్రజా ఆత్మీయ సమావేశం కి పెద్ద ఎత్తున పోతుల సురేష్ అనుచరులు,కూటమి నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న మా అనుచర వర్గం ఈ ఆత్మీయ సభలో పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరడం జరుగుతుందని తెలియజేశారు. జరగబోయే ఈ ఆత్మీయ సమావేశం జిల్లా అధ్యక్షులు జివిఎం శేఖర్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ విచ్చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఎల్వి రమేష్ బాబు, మత్స్యకార సెల్ రాష్ట్ర కో- కన్వీనర్ గొడుగు నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు సోకే రామాంజనేయులు, దళిత మోర్చా ఉపాధ్యక్షులు పైపల్లి నరసింహులు నారాయణస్వామి, చరణ్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ట ... కలశాల ప్రతిష్ఠ కార్యక్రమం

## ధ్వజస్తంభ, కలశాలకు దేవత మూల మంత్ర జపాలు

## 3వ రోజు ధ్వజ స్తంభం శిఖరమున కలష స్థాపన కార్యక్రమం



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని చిన్న మిట్ట వద్ద శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం నందు శుక్రవారం నుంచి5 రోజులపాటు సాగే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు (శనివారం) ఘనంగా ధ్వజస్తంభ,కలశాల ప్రతిష్ఠ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడు తూ 3వ రోజు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ,కలశాల కార్యక్రమంలో భాగంగా ప్రాతః కాల పూజ కార్యక్రమం, ప్రతిష్ఠ విగ్రహ దేవతా మూలమంత్ర జపాలు, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప మూల మంత్రం హెూమం, దుర్గా హెూమం అనం తరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అంద జేశారు.ధ్వజస్తంభం దాతలు రాగురి పెద్ద దొడ్డెప్ప, ఉత్తమ్మ ల కుమారుడు వేమయ్య అన్నదానం కార్యక్ర మాన్ని నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు, పుర ప్రజలు విరివిరిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముది గుబ్బ పట్టణం లోని ఎన్టీఆర్ సర్కిల్ నందు శనివారం భక్త కనకదాసు జయంతికి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి లోకేష్, సత్తి, శ్రీరా ములు, ముని, శివ, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటర్‌కు మరమ్మతులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీ లోని చెరువు వాండ్ల పల్లి గ్రామంలో విద్యు త్ మోటార్ కాలి పోవడంతో తాగునీటి సమస్య ఏర్పడిందని, సర్పంచ్ భారతి దృష్టికి తీసుకురా వడంతో స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి విద్యు త్ మోటార్ కు మర మ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించినట్లు సర్పంచ్ భారతి చాంప్లా నాయక్ తెలిపారు. దీంతో సమస్య పరిష్కరిం చాలని తెలియజేసిన వెంటనే పరిష్కరిం చడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కురుబల మనసు పాలలాగ స్వచ్ఛమైనది

**మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం రావడం మా అదృష్టం**
**బిటిపి నీళ్లు ఇస్తే ప్రతి ఇంట్లో సీఎం ఫోటో పెట్టుకుంటాం**
**కురబల పై కేసులు పెట్టి హింసించిన వ్యక్తి మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న కురబ కులస్తులు పాలు ఎలా ఉంటాయో వారి మనస్సు అలాంటిది అని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని కనకదాస్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్, మంత్రులు పయ్యావుల కేశవ్, సబితమ్మ, ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణి, ఎమ్మెస్ రాజు, సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎంపీలు పార్థసారథి, అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం పట్టణానికి రావడం మా అదృష్టం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బీటీపీ ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తే, వైసీపీ ప్రభుత్వం ఒక గంప మట్టిని కూడా తీయలేదన్నారు. నియోజకవర్గ ప్రజలకు శాశ్వతంగా బీటీపీ నీళ్లను ప్రభుత్వం ఇస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోలు ప్రతి ఇంట్లో పెట్టుకుంటామని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. గత వైసిపి మంత్రి ఉషశ్రీచరణ్ తన తోటి కులస్తులపై అక్రమ కేసులు పెట్టి హింసించిందని, ఏ ఒక్క కురబల కార్యక్రమాన్ని కూడా నిర్వహించలేదని, మాజీ మంత్రిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కనకదాస్ జయంతిని రాష్ట్ర పండుగ కళ్యాణదుర్గంలో జరుపుకోవడం కురబ కులస్తులకు, నియోజకవర్గ ప్రజలకు, శుభ పరిమాణం అని అన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని, చెప్పిన మాటను నెరవేర్చడంలో నారా లోకేష్ ముందుంటారన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు, అదే సంవత్సరంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మించాడన్నారు. మంగళగిరిని ఏ విధంగా అయితే అభివృద్ధి చేశారో, వెనకబడిన కళ్యాణదుర్గం అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గూగుల్ సంస్థను తీసుకోరావడానికి నారా లోకేష్ కృషి చేశారన్నారు. నియోజకవర్గానికి బిటిపి ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసి, రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నా ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అన్ని దేశాల్లో ఖ్యాతి చాటుతున్న ఆంధ్రప్రదేశ్ వాసులు

**-అనంతపురం మేయర్ వసీం**



అనంతపురం, మేజర్ న్యూస్ తెలుగువారు ఖండాంతరాల్లో కీర్తిని చాటుతున్నారని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. శనివారం దక్షిణ కొరియాలోని యెంగ్నమ్ విశ్వవిద్యాల యంలో తెలుగువారు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో మేయర్ వసీం సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కు అక్కడున్న వారంతా ఘనంగా స్వాగతం పలికారు. చిన్న వయసులోనే అనంతపురం నగరానికి మేయర్ గా కావడంపై అక్కడ ఉన్నటువంటి పరిశోధకులు, ప్రొఫెసర్లు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. సభకు హాజరైనటువంటి వారిని ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, భారతదేశము నుంచి వచ్చినవారు ఎందరో ప్రొఫెసర్ల గాను, పరిశోధకులుగాను రాణిస్తున్నారంటే మన తెలుగువారి ప్రతిభ ఇందుకు నిదర్శనం అన్నారు. అనంతపురంలోని ఎస్కేయూ, జేఎన్టీయూ ల నుంచి కూడా జిల్లాలోని రైతు బిడ్డలు కూడా ఇక్కడకు ఫెలోషిప్స్ పై వచ్చి పరిశోధకులు గాను ప్రొఫెసర్ల గాను రాణించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొరియా లోని ఈ విశ్వవిద్యాలయానికి వచ్చిన వారిలో మీలో కూడా చాలామంది పేద విద్యార్థులు ఉంటారని మీరు కూడా ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో చదివే ఇక్కడికి వచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. పేద విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండడానికి ఎన్నారై తరఫున మీరు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందినటువంటి కొరియాలోని భారతీయుల ప్రతినిధిగా ప్రెసిడెంట్ మైదు ల్ ఇస్లాం, ఇండియన్స్ ఎన్జీవో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సాంసంగ్ రీజియన్ హెడ్ విశ్వనాథన్, ఇండియన్స్ ఎగ్జిక్యూటివ్ హెడ్ గణేష్ కొయ్యాడా పాల్గొన్నారు.

# కనకదాసు విగ్రహ దాతకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సవితమ్మ

**కురబలు తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటాం**
**- ఎంపీ పార్థసారథి**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కురుబల ఆరాధ్య దైవం, కనకదాస్ విగ్రహ దాత ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కురబ లస్తులు రుణపడి ఉంటామని రాష్ట్ర మంత్రి సవిత అన్నారు. పట్టణంలోని కనకదాస్ విగ్రహావిష్కరణ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి సబితమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కురబలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, కురవ కులస్తులు తెలుగుదేశం వైపే ఉన్నారని మంత్రి సవిత అన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో ముందుంటున్నారన్నారు. బీసీల కులస్తులలో రాయలసీమలో ఎక్కువ శాతం కురవలే ఉన్నారని, గురు వులకు పర్మినెంట్ కనకదాస్ జయంతిని జరుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల కురుమలకు ఇన్సూరెన్స్ రాక ఇబ్బందులు పాలవుతున్నామన్నారు. వెటర్నరీ డిపార్ట్మెంట్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చించి త్వరలోనే ఇన్సూరెన్స్ ను అందేలా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కొండల్లో జీవించే కురుగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, గొర్రెలకు దొడ్డి తదితర, సదుపాయాలను త్వరలోనే ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. అనంతరం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి మా కులస్తులకు అండగా నిలిచిందని హిందూపూర్ ఎంపీ పార్థసారథి అన్నారు. కురుపుల ఆరాధ్య దైవం కనకదాస్ జయంతిని ప్రభుత్వ జయంతిగా గుర్తించి కురుబల ఆత్మగౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నే కురుబలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. ఎమ్మెల్యే గతంలో 14 శాఖలు మా కురవ కులస్తుడు రామచంద్రారెడ్డికి తెలుగుదేశం పార్టీ అప్పగించిందన్నారు. కురుబ కులస్తులు తెలుగుదేశం వైపే ఉన్నారని బహిరంగ సభలో ఎంపీ పార్థసారథి అన్నారు. రాబోయే రోజుల్లో కురుబలకు నామినేట్ పోస్టులను కేటాయించి కురువలను ఆదుకోవాలని మంత్రి నారా లోకేష్ కు పార్థసారథి విజ్ఞప్తి చేశారు.

## జేఎన్టీయూలో
# భక్త కనకదాసు జయంతి వేడుకలు..

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన విసి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో భక్త కనకదాస జయంతి వేడుకలను పరిపాలన భవనములో ఘనంగా నిర్వహించారు. భక్త కనకదాస చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. భక్త కనకదాస అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయనలోని విశిష్ట వ్యక్తిత్వం, సమయపాలన, నీతి నిబద్ధతను ప్రతి ఒక్కరు అలవరచుకోవాలని తెలిపారు. జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, కళాశాల సిబ్బంది అద్వర్యంలో భక్త కనకదాస జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య వి.బి.చిత్ర, ఆచార్య జీ. శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, పిఆర్వో డాక్టర్ బి. ఓం ప్రకాశ్, ఎ.ఆర్. నూర్ మహమ్మద్, ఉపకులపతి పి ఎ బి. సునీల్, డి. శ్రీనివాసులు, రిజిస్ట్రార్ పి ఏ అబ్బాస్ అలీ, భోధన భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో
# ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** సామాజిక సంస్కర్త, గొప్ప కవి శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలను శనివారం జిల్లా పోలీసు కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు .. ఈ కార్యక్రమానికి (ఏ.ఆర్) డీఎస్పీ శ్రీనివాసులు హాజరయ్యారు.ఎ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.... సామాజిక తత్వవేత్త గా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనల ద్వారా సమాజంలోని అసమానతలను, కులవ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. మానవత్వపు విలువలే అత్యున్నతమని చాటిచెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు రాఘవన్, మోహన్, ఆర్ఐ లు వలి ,మహేష్ రవికుమార్, ఆర్ఎస్ఐ లు , ఏ ఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# టీకాలు మన ఆరోగ్య భద్రతకు మూలస్తంభం

డా. మౌనిక రెడ్డి
కన్సల్టెంట్ పీడియాట్రిక్, నియోనాటాలజిస్ట్
కిమ్స్ సవీర, అనంతపురం.



**అనంతపురం, మేజర్ న్యూస్** మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో రోగనిరోధక శక్తి ఉండాలి. ఇది కావాలంటే వయసురీత్యా మరిచిపోకుండా టీకాలు తీసుకోవాలి. అయితే టీకాలు తీసుకోవడం వల్ల బలహీన పడుతారని, అనారోగ్యాలకు గురవుతారని ప్రజల్లో అపోహాలు ఉన్నాయి. అయితే టీకాల ఆవశక్యకత గురించి ప్రతి ఒక్కరి అవగాహన ఉండాలి. ఇందుకోసం ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన అంతర్జాతీయ రోగనిరోధక దినోత్సవం నిర్వహిస్తారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ టీకా అందించడం మానవత్వకంగా సాధ్యమే అనే థీమ్ తో ముందుకు వెళు న్నారు.

**పిల్లలకు టీకాలు ఎందుకు ముఖ్యం?**

పిల్లలకు టీకాలు వేయడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:
ప్రాణాంతక వ్యాధుల నివారణ: చిన్న పిల్లలలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. పోలియో, మీజిల్స్ (తట్టు), కోరింత దగ్గు, టెటానస్ (ధనుర్వాతం), డిఫ్తీరియా, హెపటైటిస్–బి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి టీకాలు రక్షిస్తాయి.

**తీవ్రమైన సమస్యల తగ్గింపు:**

టీకాలు వేయకపోతే ఈ వ్యాధులు న్యుమోనియా, చెవుడు, అంధత్వం, మెదడు దెబ్బతినడం లేదా మరణం వంటి తీవ్రమైన మరియు శాశ్వత వైకల్యాలకు దారితీయవచ్చు. టీకాలు ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.

టీకాల కార్యక్రమాల కారణంగానే పోలియో వంటి వ్యాధులు ప్రపంచం నుండి దాదాపుగా అదృశ్యమయ్యాయి. సకాలంలో టీకాలు వేయడం ద్వారా మరిన్ని వ్యాధులను నిర్మూలించవచ్చు.

**టీకా లేకపోతే వచ్చే ప్రమాదాలు**

టీకా లేకపోతే పిల్లలు, వయోజనులు వ్యాధులకు గురి కావచ్చు, తీవ్ర గాయాలు, శాశ్వత అవరోధాలు, మరణాలు సంభవించవచ్చును. వ్యాధి ఒకరికి వచ్చిన తరువాత అది మరికొందరికి వెళితే సంపూర్ణ సమాజాన్ని ప్రభావితం చేయవచ్చు.

టీకాలు అందరికీ ఎక్కువగా చేరే విధంగా సమాజం, ప్రభుత్వం, ఆరోగ్యసంస్థలు కలసి పనిచేయాలి. టీకా ప్రత్యేకంగా పిల్లలకు కాకుండా వయోజనులు తీసుకోవాలి. తల్లిదండ్రులుగా, మన పిల్లలకు ఉత్తమమైన ఆరోగ్యాన్ని అందించడం మన ప్రాథమిక బాధ్యత.

**సకాలంలో టీకాలు వేయించండి:** మీ పిల్లల టీకా షెడ్యూల్‌ను జాగ్రత్తగా పాటించండి. ఒక డోస్ కూడా తప్పకుండా అన్ని టీకాలు వేయించండి.

**అపోహలు నమ్మకండి:** టీకాల గురించి ఉన్న తప్పుడు సమాచారం లేదా అపోహలను నమ్మవద్దు. ఏదైనా సందేహం ఉంటే, వెంటనే మీ పిల్లల వైద్యుడిని (%ూవసఱఅ్‌తీఱషఱఅ%) సంప్రదించండి.

దేశ ఆరోగ్యానికి సహకరించండి: మీ పిల్లలకు టీకాలు వేయడం ద్వారా, మీరు కేవలం మీ బిడ్డను మాత్రమే కాకుండా, సమాజాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయం చేస్తున్నారు.

ప్రపంచ రోగనిరోధక దినోత్సవం సందర్భంగా, ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయించి, వారికి ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన భవిష్యత్తును అందిద్దామని ప్రతిజ్ఞ చేద్దాం!

# విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహానికి వేదిక ఫ్రెషర్స్ పార్టీ

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ప్రతి సంవత్సరం కొత్త విద్యార్థులు అపార ప్రతిభతో వస్తారని, వీరిని తమ మేధాశక్తితో తమ కళాశాల అధ్యాపకులు మరింత ప్రతిభావంతులుగా మలుస్తున్నారని అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరూ ' బండిల్ ఆఫ్ టాలెంట్ ' ను కలిగి ఉంటారని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ గండికోట చిన్నప రెడ్డి తెలిపారు. శనివారం నాడు కళాశాల సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం "పరిచయ్ – 2025" లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు అన్నిరంగాలలో రాణించినపుడే పోటీ ప్రపంచంలో మనగలమని పేర్కొన్నారు. డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభంలో సవాళ్లుగా అనిపించినా క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్య మనల్ని అగ్రగాములుగా తీర్చిదిద్దుతుంది అని వారు తెలిపారు.




ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా కళాశాల నందు అందరూ కలసిమెలసి ఉండాలని, ఒకరికి ఒకరు తోడుగా మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ కళాశాలలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు మెమెంటోలను అందజేసి అభినందించారు. తదుపరి విద్యార్థినులు జానపద,సినిమా పాటలతో కుడి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి తరానికి స్ఫూర్తి పప్పూరు రామాచార్యులు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ సమాజ పురోగతికోసం జీవితమంతా విభిన్న రంగాలలో కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, సాధన పత్రిక సంపాదకులు పప్పూరు రామాచార్యులు నేటితరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని జయంతి సభలో కేంద్రసాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత , పరిశోధకులు డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. పప్పూరు రామాచార్యులు జయంతి సభ వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం వేమన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా హరినాథరెడ్డి మాట్లాడుతూ.. పప్పూరు రామాచార్యులు సాధన పత్రిక నిర్వహణ ద్వారా ఈ ప్రాంత సాహిత్య సాంస్కృతిక వికాసంతో పాటు జాతీయోద్యమ నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించాడని పేర్కొన్నారు. పప్పూరి వారు విద్యార్థి దశలోనే వదరుబోతు కరపత్రాలు ప్రచురించి అనంతపురం వీధులలో పంచేవారని ఈ ప్రాంతంలో జర్నలిజం వికాసానికి పునాదిగా నిలిచారని అన్నారు. అనంతపురం తొలి మున్సిపల్ చైర్మన్ గా, గ్రంథాలయ అధ్యక్షులుగా, కో అపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ గా , లలితకళాపరిషత్, హరిజన సేవాసదన్, నేషనల్ సాయిబాబా కళాశాల తదితర అనేక సంస్థలలో తనదైన ముద్రవేసారని పేర్కొన్నారు. రాయలసీమ ప్రయోజనాల కోసం శ్రీభాగ్ ఒప్పంద సాధనలో పప్పూరు వారు కీలకమని అన్నారు. సాహిత్యకారుడిగా ఆయన పాత్రని వివరించారు. ఈ సందర్భంగా పప్పూరు రామాచార్యుల చిత్రపటానికి పూలమాల అర్పించి ఆయన రాసిన రామయ్యపదాలను గానం చేసారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు రమ ణ, రాహుల్, కవులు సూర్యం, నర్సిరెడ్డి, పర్యావరణ కార్యకర్త ఎవిరెడ్డి , రవికుమార్, నాగశేషారెడ్డి, లోకన్న, సుధాకర్ పాల్గొన్నారు.




## పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఆర్ట్ ఫెస్టివల్..

-హనుమంతప్ప, ఏటిఎల్ పద్మావతి

**రామగిరి మేజర్ న్యూస్:** పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఆర్డిటి వారు ఏరియా లెవెల్ ఆర్టిఫికెట్లను నిర్వహిస్తున్నామని ఆర్డిటి హనుమ ంతప్ప, మామిళ్ళపల్లి ఏరియా ఆర్డిటి ఏటీఎల్ పద్మావతి పేర్కొన్నారు. శనివారం కనగానపల్లి మండల కేంద్రంలో ఆర్డిటి వారు విద్యార్థులకు ఏరియా లెవెల్ ఆర్ట్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బంక మట్టితో చేసిన బొమ్మలను వాటర్ పెయింటింగ్ రంగురంగుల పేపర్ కటింగ్ హ్యాండ్ రైటింగ్ పోటీలను నిర్వహించారు. ఏటిఎల్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు చేయూతను అందిస్తే వారిలో ఉన్న సృజనాత్మకత అంతా వెలికి తీయవచ్చు అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిఎల్ వెంకటేశ్వర్లు, సిఎస్ రామకృష్ణ, గోపి, 50 మంది దాకా విద్యార్థులు పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



## నారా లోకేష్ ను కలిసిన విజయ్ చౌదరి

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ కళ్యాణ దుర్గం పర్యటన కి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి విజయ్ చౌదరి హలో సెల్ఫీ ప్రోగ్రామ్ లో కలిశారు.. ఈ సందర్భంగా లోకేష్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ,జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, ఎన్నికలు పై దృష్టి పెట్టాలని అన్నారు.




## దేశ చరిత్రలో గొప్ప నాయకుడిగా చంద్రబాబు నిలిచిపోతారు

**- స్టీల్ సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం నాదల్**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శ్రీ కనకదాసు జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో లోకేష్ అన్న పర్యటన సందర్భంగా రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు తెలుగుదేశం నాయకులు బి ఎం నాదల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో నారా లోకేష్ అన్నగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చూడబోతున్నామని . దేశ చరిత్రలో నారా చంద్రబాబు గొప్ప నాయకుడుగా నిలిచిపోతారని భవిష్యత్తు చెప్పారు. లోకేష్ అన్న సుదీర్ఘ పాదయాత్రలో యువత కు ఉద్యోగ కష్టాలు చూశారని. శంఖారావం వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారని . ప్రజలు నారా చంద్రబాబునాయుడు కష్టాన్ని చూసి రాష్ట్ర ప్రజలు లోకేష్ అన్నను ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోనే స్టీల్ ప్లాంట్, డి. హీరేహాళ్ మండలంలో జాజరకల్ వద్ద ఇథనల్ పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు నిరుద్యోగ సమస్యను ఎక్కువ జాబ్ మేళాలు తో పరిష్కరిస్తానని లోకేష్ అన్న బి ఎం నాదల్ కు భరోసా ఇచ్చారు ...




## సెలవు రోజుల్లో తరగతులు

**- విద్యార్థి సంఘం ఆందోళన**

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ హిందూపురం పట్టణంలోని నారాయణ కళాశాల, శ్రీ చైతన్య పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నందుకు విద్యార్థి సంఘ నాయకులు ఆందోళన చేపట్టి సంస్థలను బంద్ చేశారు.పీ డీ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు బాబావలి, వై ఎస్ ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కదిరిష్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుదీప్, ఉపేంద్ర, పని వలిసాబ్, అభిషేక్, వరుణ్ కుమార్, ధనుష్ పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులను ఆదుకోవాలని నారా లోకేష్‌కు వినతి

### సోమల ప్రకాష్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేసినట్లు బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణ్ దుర్గం విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు బాధిత రైతులు, కూటమి నాయకులతో కలిసి నిర్వాసితుల గోడు వినిపించి వినతి పత్రం అందజేసినట్లు సోమల ప్రకాష్ తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధర మేరకు, కదిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రకారం పట్టణ శివారులోని ఎకరా భూమి కోటి రూపాయల యాభై లక్షల మేర ఉందన్నారు. ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కొరకు సేకరించిన భూమికి ఎకరాకు రూ.8.90 లక్షల మేర ప్రకటించడం జరిగిందన్నారు. ఏదేని ప్రభుత్వ, ప్రజా అవసరాల నిమిత్తం భూమి సేకరించాల్సిన అవసరం ఏర్పడిన, అక్కడి ధరలకు ఐదు రెట్లు ఎక్కువగా బాధితులకు ప్రభుత్వం పరిహారం అందివ్వడం జరుగుతుందన్నారు.



కాగా నానాటికి విస్తరి స్తున్న పట్టణ శివారులో భూముల ధరలు పెరుగుతున్నాయని అంతటి విలువైన భూములకు ప్రభుత్వం మార్కెట్ ధర ప్రకారం చెల్లించాల్సి ఉండగా, జాతీయ రహదారి నిర్మాణం కోసం సేకరించిన భూములు మార్కెట్ ధర కన్నా తక్కువగా 10% మాత్రమే అందివ్వడం దారుణమని తద్వారా రైతులు తీవ్రంగా నష్ట పోతున్నట్లు ఆయన తెలిపారు. రహదారి విస్తరణ కారణంగా పట్టణ శివారులో సుమారు 54 మంది రైతులు తమ విలువైన భూములు కోల్పోతున్నారని, సంబంధిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని వినతిపత్రంలో తెలిపినట్లు ప్రకాష్ తెలిపారు. మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించా రన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి రమేష్ బాబు, సూర్య నారాయణ, వెంకట్ నారాయణ చౌదరి, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



## 13న జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆదరణ పథకం క్రింద అర్హులైన చేతి వృత్తి దారులందరికి కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తున్నట్లు చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంలు కావస్తున్నప్పటికీ గత ఆరు నెలల కిందట బీసీ కార్పొరేషన్ల ద్వారా బీసీలకు ఉపాధి కోసం పండ్ల వ్యాపారం, పాల వ్యాపారం, గొర్రెలమేకల పెంపకం,కోళ్ల ఫారం, బట్టల దుకాణం, కిరాణాదుకాణం, సెంట్రింగ్ మిల్లర్స్ వంటి తదితర చిరు వ్యాపారాల చేతి వృత్తి దారులకు 1.75 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ఇంటర్వ్యూలు పూర్తయినప్పటికీ నేటికీ కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయకపోవడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం పై ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న వెనుకబడిన తరగతుల చేతి వృత్తిదారుల ఇప్పటి కయినా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 13న ధర్నాకు బీసీ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి లింగమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పోతులయ్య, సివి హరికృష్ణ, రామాంజనేయులు, సి నాగప్ప ,ఈడిగ రఘు,గోవిందరాజులు ,లక్ష్మీనారాయణ ,వడ్డే ఆనందు ,నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించండి

### -మంత్రి నారా లోకేష్‌కు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుల విజ్ఞప్తి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** టిడిపి అవిర్భావం నుంచి అండగా నిలిస్తున్న జిల్లా వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌కు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లెల జయరాం, ఓసీసీఐ జిల్లా అధ్యక్షులు వి.రామకృష్ణలు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది వడ్డెర్లు రాళ్ళు కొట్టుకుంటూ. మట్టి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటు న్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావాస్తున్నా నేటికి వడ్డెర్లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో దాదాపు 80శాతం వడ్డెర్లందరూ టిడిపికి వెన్నంటే ఉంటూ..పార్టీ కోసం పనిచేస్తున్నారని, కానీ వడ్డెర్లకు రాజకీయంగా సరైన గుర్తింపు లభించడం లేదని మంత్రికి వివరించారు.రాష్ట్రంలో 15శాతం క్వారీలను వడ్డెర్లకు కేటాయించాలని, పన్నుల రూపంలో 50శాతం మాత్రమే వడ్డెర్లు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీన్ని వెంటనే అమలు చేయాలని మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు.వడ్డెర్లకు ఆధరణ పథకం కింద పనిముట్లు పంపిణి చేయాలని, 50సంవత్సరాలకే వృద్దాప్య పింఛన్లు మంజూరు చేయాలని, పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన వడ్డెర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా చెల్లించాలని మల్లెలజయరాం, వి.రామకృష్ణలు మంత్రి నారా లోకేష్‌ను కోరారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

### మంత్రి నారా లోకేష్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ వినతి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రద్దుతో... నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వం, కార్మికశాఖ ద్వారా పొందాల్సిన ప్రయోజనాలకు దూరమయాయ్యరన్నారు. గతంలో సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులకు ప్రమాద బీమా, ఆర్థిక సాయం అందేవని నారా లోకేష్‌కు ఆయన వివరించారు. ఎన్నికల ముందు ప్రచారంలో వడ్డెర్లకు, భవన నిర్మాణ కార్మికులకు తమ ప్రభుత్వం వస్తే సంక్షేమ బోర్డును పునరుద్దరించి..పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లన్నింటిని పరిష్కరిస్తామని ఇచ్చారని. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డుకు కోటి రూపాయిలు జమ చేయాలని మంత్రిని రామకృష్ణ కోరారు. ఎటిపి 01 మంత్రి నారా లోకేష్‌ను కలసిన ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కార్యాలయంలో కనకదాసు జయంతి



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** శ్రీ భక్త కనకదాస జయంతినీ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటానికి శింగనమల నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో చేరిన పలువురు నాయకులు.



**మడకశిర, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు చిత్తనగిరియప్ప, చిత్తయ్య రంగస్వామి, మురళీధర్, చిత్రలింగప్ప,కరియన్న, కరియప్ప, ఈరన్న చంద్రశేఖర్, కుమార్ తో పాటు పది కుటుంబాలు వైసీపీ ని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయం వద్ద శనివారం పార్టీలోకి చేరిన నాయకులకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు, లక్ష్మీనరసప్ప, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఉపాధ్యక్షుడు హరీష్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామానికి చెందిన జనసేన ఉపాధ్యక్షుడు దండు హరీష్ పై జరిగిన దాడిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తీవ్రంగా ఖండించారు.వ్యక్తిగత గొడవలో కొందరు కట్టెలు, రాళ్లు, కొడవళ్ళతో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు హరీష్‌ను అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. ఆమె సూచనలతో శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు మరియు టిడిపి నాయకుడు అనిల్ యాదవ్ అనంతపురం సర్వజన ఆసుపత్రికి చేరుకుని హరీష్‌ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.దాడి ఘటనపై శింగనమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బెంగళూరులో కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం చేయండి

### నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న



**అమరాపురం మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం తెచ్చిన మెడికల్ కాలేజీల ప్రవైటీకరణ పద్దతిని తక్షణమే నిలిపివేయాలని ఆదేశిస్తూ పార్టీ శ్రేణులకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల కార్యక్రమం చేసి రాష్ట్ర గవర్నర్ గారికి అందజేయాలని ఆదేశించిన విషయం విదితమే కావున బెంగళూరులో నివసిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలు , ఉద్యోగస్తులు , కార్మికుల కోసం హలుకూరు కాంతరాజు గారి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమ బెంగళూరులోని రామయ్య ఎంక్లేవ్ లో ఉన్న దాసరహల్లి మాజీ ఎంఎల్ఏ మంజునాథ్ కార్యాలయంలో ఈ నెల 9న ఆదివారం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి సతీష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల కో ఆర్డినేటర్ ,అడ్మిన్ హెడ్ గా ఉన్న ఆలూరు సాంబశివారెడ్డి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎంఎల్ ఏ రెడ్డెప్ప రమేష్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు స్టీల్ లేడీ శ్రీ మతి ఉషాశ్రీ చరణ్, మడకశిర సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప మరియు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని, కావున బెంగళూరు లో నివసిస్తున్న జగన్ అభిమానులు పార్టీ అభిమానులు బెంగళూరు ఏ మూలన ఉన్న ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసింది గా కోరుకొంటున్నాను కావున ఇదే ప్రత్యేక ఆహ్వానంగా భావించి ప్రతి అభిమాని హాజరవ్వాలని పేరు పేరు నా అందరూ కార్యక్రమంలో హాజరు కావాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న పిలుపునిచ్చారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎక్సైజ్ సీఐ గడం నాయుడు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. ఆసక్తిగలవారు ఈనెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం తాడిపత్రి ఎక్స్చేంజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.



పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్ బాబును కలసి వినతి పత్రం సమర్పిస్తున్న విప్ ప్రభుత్వ కాలవ శ్రీనివాసులు హిందూపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

## హలో దళిత చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరణ

**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య ఉసురుపాటి బ్రహ్మయ్య అన్న మాదిగ ఆదేశాల మేరకు శనివారం న రాయదుర్గం పట్టణం నందు దళితుల ఆశా జ్యోతి, భారతదేశ పౌరుల హక్కుల ప్రధాత భారత దేశ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ అన్నగారి మరియు మరియు జిల్లా నాయకులు ఆలూరు గంగాధర కొత్తపల్లి గోవిందు. రాయదుర్గం తాలూకా అధ్యక్షులు వన్నూరు స్వామి మరియు ఉసురుపాటి బ్రహ్మయ్యఅన్న కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో " హలో దళిత - ఛలో డిల్లీ " కర పత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపడానికి ఎం ఎం జేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానే పల్లె మద్దానప్ప మరియు ఏ ఎల్, డి బి ఎస్ ఎఫ్ రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ హలో ఉలిగెప్ప తాలూకా అధ్యక్షులు రమేష్ లు పాల్గొనడం జరిగింది కరపత్రాలు ఆవిష్కరించడం అనంతరం మద్దానప్ప మాట్లాడుతూ ఆయన భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి :జస్టిస్ బియర్ గవాయి జరిగిన దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాట్లాడుతూ ఈ అనాగరిక చర్య ను ప్రతి ఒక్క భారతీయుడు ఖండించాలని, ఆ అనాగరికుడు , ఆర్ఎస్ఎస్ భావజాలంతో మనువాద చంకనెక్కి సనాతన ధర్మం పేరిట విచ్చల విడిగా ప్రవర్తించిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మనువాద భావజాలంతో ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో లౌకిక వాదాన్ని, సమానత్వాన్ని తీసి వేసి సనాతన ధర్మాన్ని,మనువాదాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నది. నిన్నగాక మొన్న జరిగిన మహిళల ప్రపంచ కప్ క్రికెట్ లో జెమిమా రోడ్రిక్స్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ జీసెస్ దయ వలనే ఇంత బాగా అడగలిగాను, జీసస్ కు థాంక్స్ చెపుతున్నాను అని ఎంతో వేదనతో ఏడ్చింది. దళిత మహిళగా ఆమె ఆ స్థాయికి రావడానికి ఎంత వివక్షకు గురి అయిందో,ఎన్ని అవమానాలు నీ ఎదురుకుందో ఆమె ఆ మాటలు అన్నందుకు మనువాదులు సోషల్ మీడియాలో ఆమెను బూతులు





తిడుతూ, హేయంగా మాట్లాడుతూ ఎంత ట్రోలింగ్ చేశారో మ నం చూసాం. అలాగే హర్యానా లో దళిత ఐపిఎస్ అధికారి డ్యూటీ నిర్వహణ లో అగ్ర కుల అధికారుల వల్ల ఎన్నో అవమానాలను, వివక్ష కు గురై మానసిక వేదనతో ఆత్మహత్య చేసి కోవటం మనం చూసాం. నిన్న గాక మొన్న దళిత ఎమ్మెల్యేమాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి ర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈ దేశంలో దళితులు, అణగారిన వర్గాలు ఎంతో ఉన్నత చదువులు చదివి ఉన్నత మైన పదవులలో, సమాజం లో గౌరవంగా జీవిస్తున్నారని, అది ఒక్క రాజ్యాంగం వల్లనే జరిగిందని, బైబిల్, ఖురాన్,భగవద్గీత ల వల్ల కాదనీ అన్నందుకు అతన్ని కూడా చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. దళితులు ఏ స్థాయిలో ఉన్నా వివక్ష అణచివేత దాడులు మానభంగాలు కేసులు ఇలా మన పైన నిరంతరము జరుగుతూనే ఉన్నాయి అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నానని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం సీనియర్ నాయకులు ఆలూరు గంగాధర జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి గోవిందు రాయదుర్గం తాలూకా అధ్యక్షులు వన్నూరు స్వామి కళ్యాణదుర్గం సీనియర్ నాయకులు ముప్పలకుంట నల్లప్ప శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి. తిప్పేస్వామి. శెట్టూరు మండల ప్రధాన కార్యదర్శి మల్లెల ఉదయ్ కుమార్. గుమ్మగట్ట మండల అధ్యక్షుడు సురేష్ మండల ఉపాధ్యక్షుడు మహేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పేస్వామి సీనియర్ నాయకులు మల్లి. తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### రజక సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్సీ పరమేష్ కు సన్మానించిన రజకులు

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని ఎన్జీవో హోంలో శనివారం ఏపీ రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ సి పరమేష్ కి ఆంధ్రప్రదేశ్ రజక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా గౌరవ అధ్యక్షులు కనుముక్కల లక్ష్మన్నలకు ఘనంగా సన్మానించారు. ఏపీ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివయ్య, జిల్లా అధ్యక్షులు బాపనపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రజకుల యొక్క స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైందన్నారు.ముఖ్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినటువంటి రజకులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామన్న హామీ ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదు. మేము మా తోటి నాయి బ్రాహ్మణ కుల సంఘాల మాదిగ షాపులు పెట్టుకునే టువంటి పరిస్థితులు లేవు. కేవలం మా ఇంటి ఆడవారు మేము ఇంటి దగ్గరే ఉండి పనిచేసేటు వంటి వృత్తి. మాది ముఖ్యంగా సేవకులం వృత్తి కులం సంచార జాతి కులం ఈ రాష్ట్రంలో అత్యధిక బిసి కులాలలో ఎక్కువ జనాభా ఉన్నారని, కర్ణాటక రాష్ట్రంలో ఎస్సీలగా ఉన్నటువంటి కులం మిన్నజాతి కులం అవహేళనకి అన్యాయమన్నారు. స్వాతంత్రం వచ్చిన టువంటి మాకు ఎస్సీల్లో చేర్చాలని



డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్, నారా లోకేష్ పాదయాత్రలో మాకు ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని, ఎస్సీ జాబితాలో చేస్తామన్న టువంటి వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప, జిల్లా అధ్యక్షులు బాపనపల్లి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు తలుపుల గంగన్న, జిల్లా ఉపాధ్యక్షులు తలుపుల నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి నల్లబల్లి శంకర్, జిల్లా కార్యదర్శి బూర్గుల నాగరాజు, రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీ రాశి వేమనారాయణ, రజక ఉద్యోగ జిల్లా కన్వీనర్, రామ్ కుమార్, టీచర్ శివ శంకర్, హెచ్ఎం నాగరాజు, ఈ సందర్భంగా నూతన పట్టణ కమిటీ ఎన్నిక కాబడిన, పులగం పల్లి శివప్ప, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, ఉపాధ్యక్షుడు గంగరాజు, భాను ప్రకాష్, సైదాపురం వెంకటేష్, కార్యవర్గ సభ్యులు 15 మందిని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బీసీ సంఘాల నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కోటి సంతకాల సేకరణ

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గునేహల్లి గ్రామం లో పంచాయితీ అధ్యక్షులు గౌర్రె రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈరలక్కప్ప పాల్గొని గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈరలక్కప్ప తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప గారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు ఆమోదించబడ్డాయని, వాటిలో జగనన్న ప్రభుత్వంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పది కాలేజీలను "తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేస్తాం"అని చెప్పిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వాటినన్నింటినీ ప్రైవేటీకరణ చర్యలకు దారితీస్తూ పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద ప్రజల విద్యార్థులకు అందాల్సిన మెడికల్ సీట్లు దక్కకపోవడం, అలాగే సామాన్య ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందకపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని ఈరలక్కప్ప గారు హెచ్చరించారు. ఈ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణానికి వ్యతిరేకంగా మనందరం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మహిళలకు ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించి, విద్య మరియు వైద్యాన్ని కాపాడే ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గ్రామ మహిళల దగ్గర నుండి కోటి సంతకాల సేకరణలో భాగంగా కరపత్రాలను అందజేసి సంతక సేకరణ



చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు త్రిలోక్ నాథ్, ఎంపీపీ ఈరన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బిడి నరసింహమూర్తి, నియోజకవర్గ వైకాపా ఐటీ వింగ్ చిత్తన్న, గొల్లమారనపల్లి వెంకటరమణ, పంచాయతీ యువత అధ్యక్షులు శశికుమార్, హేమావతి పంచాయతీ అధ్యక్షులు రవీంద్ర, పంచాయితీ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, పంచాయితీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిదేశ్వర, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మంజునాథ, జె మంజునాథ్, మురళి, నంజుండా, సిద్దేశ్, చిన్నప్ప, రాజ, మంజన్న, మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.





### గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై

# ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

## అర్లయ్య, చౌడప్ప డిమాండ్

**కొత్తచెరువు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అర్లయ్య, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు చౌడప్ప, సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వానికి తమ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం కొత్తచెరువు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగిన సమావేశంలో కీలక ప్రకటన విడుదల చేశారు. సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**? సచివాలయ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు:**

?ఉద్యోగులు ప్రస్తావించిన ముఖ్యమైన అంశాలు మరియు డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి:

?నోషనల్ ఇంక్రిమెంట్ల చెల్లింపు: సచివాలయ వ్యవస్థ ప్రారంభమైన నాటి నుండి నిబద్ధతతో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులందరికీ నోషనల్ ఇంక్రిమెంట్లు నిర్ణీత గడువులోగా మంజూరు చేయాలి.

?స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంటు: ఏ . ఏ.ఎస్ నిబంధనల ప్రకారం ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ప్రతి సచివాలయ ఉద్యోగికి స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంటు మంజూరు చేయాలి.

?సర్వేలు, పంపిణీ పనుల నుండి విముక్తి: సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, అనవసర ఒత్తిడికి గురిచేస్తున్న డోర్ టు డోర్ సర్వేలు, స్టిక్కర్లు, పాంప్లెట్లు వంటి పనుల నుండి తక్షణమే విముక్తి కల్పించాలి.

?స్పష్టమైన జాబ్ చార్ట్: ప్రతి కేటగిరీ ఉద్యోగి యొక్క బాధ్యతలను, విధులను స్పష్టంగా నిర్వచించే సమగ్రమైన జాబ్ చార్ట్ రూపొందించాలి.

?ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు: ఇంజినీరింగ్, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, వార్డు సచివాలయ ఉద్యోగులు తదితర కేటగిరీలకు వెంటనే ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలి.

?పారదర్శక బదిలీ వ్యవస్థ: టీచర్ల బదిలీల మాదిరిగా వెబ్ బేస్డ్ ఆటోమేటెడ్ పోర్టల్ ద్వారా పారదర్శక బదిలీలను చేపట్టాలి. అలాగే, అంతర్ జిల్లా బదిలీలను కూడా తక్షణమే ప్రారంభించాలి.

?అధికారిక మొబైల్ ఫోన్ %డ% సిమ్ కార్డు: ఉద్యోగుల వ్యక్తిగత గోప్యత, సైబర్ సెక్యూరిటీని దృష్టిలో ఉంచుకుని ప్రతి సచివాలయ ఉద్యోగికి అధికారిక ఫోన్ మరియు సిమ్ కార్డు అందించాలి.

?సెలవు దినాల్లో మినహాయింపు: సెలవు మరియు పండగ దినాలలో విధుల నుండి సచివాలయ ఉద్యోగులను మినహాయించి, అవసరమైతే అత్యవసర సేవల కోసం రొటేషన్ విధానాన్ని అమలు చేయాలి.

?డిజిటల్ అసిస్టెంట్లకు న్యాయం: జీవో నెంబర్.91 ప్రకారం రీ-క్యాటగరైజేషన్ ప్రక్రియలో విస్మరించబడిన ఆరో గ్రేడ్‌కు చెందిన డిజిటల్ అసిస్టెంట్లను వెంటనే పరిగణనలోకి తీసుకుని, ఆ అన్యాయాన్ని సరిదిద్దాలి.

? ఇతర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లు:

?ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా, ఏపి జేఏసీ అమరావతి ప్రధాన కార్యదర్శి జి.వై. పద్మనాభరావు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరి సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై మరిన్ని డిమాండ్లను ఉంచారు:

?12వ వేతన సంఘం (పీ.ఆర్.సి) ను వెంటనే ఏర్పాటు చేయాలి.

?30% మధ్యంతర ఉపశమనం (ఐ.ఆర్) మంజూరు చేయాలి.

?మూడు పెండింగ్ డీఏలు విడుదల చేసి, 11వ వేతన సంఘం బకాయిలు చెల్లించాలి.

?పెన్షన్‌దారుల గ్రాట్యుటీ మరియు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలి.

?సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలి.

?ఈ హెచ్ ఎస్ వైద్య పరిమితిని ?2 లక్షల నుంచి ?5 లక్షలకు పెంచాలి.

?ఒప్పంద మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను స్థిరీకరించాలి.

?మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వలె రెండేళ్ల పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి.

?మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు సానుభూతి నియామకాలు ఇవ్వాలి. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏపీ జి.డబ్ల్యూ.సే.ఓ జిల్లా కార్యదర్శిగా కంచుకుంట పద్మ (మహిళా సంరక్షణ కార్యదర్శి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, డిజిటల్ అసిస్టెంట్ జిల్లా కమిటీ సహాధ్యక్షులు భార్గవ్ చౌదరి, సంక్షేమ విద్యా సహాయకులు జిల్లా అధ్యక్షులు అంకె శ్రీధర్ మరియు వివిధ కేటగిరీలకు చెందిన సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యోగులందరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.